ప్రజాశక్తి

శనివారం 14 జూన్ 2025 | 8 పేజీలు

ఎన్టిఆర్

కృష్ణా

'తల్లికి వందనం' అర్హులు 2,13,846 మంది

- సచివాలయాల్లో జాబితాలు
- 20 వరకు అభ్యంతరాలు, అర్జీల స్వీకరణ
- 21 నుండి 28 వరకు పరిశీలన
- కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ వెల్లడి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : జిల్లాలో తల్లికి వందనం పథకానికి 2,13,846 మంది విద్యార్థులు, 1,41,999 మంది తల్లులు అర్హత సాధించారని ఎన్టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులతోపాటు అనర్హుల జాబితాలను గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శిస్తామని తెలిపారు. ఈనెల 20వ తేదీ వరకు అభ్యంతరాలు, అర్జీలు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈనెల 21 నుంచి 28వ తేదీ వరకు అర్జీలను పరిశీలించి, అనుబంధ అర్హుల జాబితాను రూపొందిస్తామని తెలిపారు. అలాగే ఈనెల 30న పథకానికి అర్హులైన మొదటి తరగతి, జూనియర్ ఇంటర్ విద్యార్థుల జాబితాలను సచివాలయాల్లో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. కొత్తగా అర్హత సాధించిన విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జులై 5న నిధులు జమవుతాయని వివరించారు. విద్యుత్ వినియోగం, రైస్ కార్డు, కుటుంబ ఆదాయం, కుటుంబానికి ఉన్న భూమి, ఫోర్ వీలర్, మున్సిపల్ ప్రాపర్టీ, ప్రభుత్వ ఉద్యోగి/పెన్షనర్, ఆదాయ పన్ను చెల్లింపు పరిమితుల ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని వివరించారు. అర్హులందరికీ ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఎవరూ ఆందోళన చెందొద్దని పేర్కొన్నారు.

రీ సర్వే గ్రామాల్లో రైతులకు రుణాలు లేనట్లే..!

- ప్రభుత్వం పాస్ పుస్తకాలు ఇవ్వకపోవడమే కారణం
- రుణాల మంజూరుకు బ్యాంకులు నిరాకరణ
- పెట్టుబడి సాయం అందక రైతుల అవస్థలు

ప్రజాశక్తి - గన్నవరం : భూముల రీ సర్వే జరిగిన గ్రామాల్లో రైతుల పరిస్థితి మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా మారింది. రైతులకు బ్యాంకుల నుండి పెట్టుబడి సాయంకింద అంతంతమాత్రంగానే రుణాలు అందుతున్నాయి. దీనికితోడు పాస్‌పుస్తకాలు లేవని రుణాలు ఇవ్వడానికి బ్యాంకర్లు నిరాకరిస్తుండడంతో రైతులు మరింత ఆందోళన చెందుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో రీ సర్వే నిర్వహించిన గ్రామాల్లో రైతులకు పాస్ పుస్తకాలు రావని రెవెన్యూ అధికారులు తెగేసి చెప్పారు. మరోవైపు పాస్ పుస్తకం ఉంటేనే రుణాలు ఇస్తామని బ్యాంకులు చెబుతున్నాయి. దీంతో రైతుల బాధలు వర్ణనాతీతంగా మారాయి. కృష్ణాజిల్లా గన్నవరం మండలం మెట్లపల్లి, తెంపల్లి, అజ్జంపూడి, కేసరపల్లి, వీఎన్ పురం, బీబీ గూడెం, పురుషోత్తపట్నం, బుద్ధవరం, దావాజీగూడెం గ్రామాల్లో భూముల రీ సర్వే జరిగింది. గత ప్రభుత్వం సర్వేయర్లను గ్రామాల్లోకి పంపి భూములను రీ సర్వే చేయించి రికార్డుల్లో నమోదు (మిగతా 2లో)

మెట్రోపై సిఎంపికి తుదిరూపు

కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ వెల్లడి

మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ : మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా భాగస్వామ్య పక్షాల సలహాలు, సూచనలకు కూడా ప్రాధాన్యమిస్తూ విజయవాడ సమగ్ర రవాణా ప్రణాళిక (సిఎంపి)కు తుదిరూపు ఇస్తామని ఎన్టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. మెట్రో రైలు ప్రాజెక్టు సహా విజయవాడ సమగ్ర రవాణా ప్రణాళికపై శుక్రవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. కష్ణా జిల్లా కలెక్టర్ డీకే.బాలాజీ, ఎన్టిఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం, ఏపీఎంఆర్‌సీఎల్ డిప్యూటీ సీజీఎం పి.రంగారావు సమావేశంలో పాల్గొన్నారు. తొలుత సిస్ట్రా ఎంవీఏ కన్సల్టింగ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి అంకుశ్ మల్హోత్రా సీఎంపీ ముసాయిదాను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. వచ్చే 25-30 సంవత్సరాల్లో నగర అవసరాలను సైతం పరిగణనలోకి తీసుకొని రూపొందించే దార్శనిక ప్రణాళికను సీఎంపీగా పేర్కొంటామని, విజయవాడ ప్రణాళికకు సంబంధించి ట్రాఫిక్, కుటుంబ సర్వేను పూర్తిచేశామని చెప్పారు. భౌగోళిక స్థితిగతులు, ట్రాఫిక్, రవాణా పరిస్థితులు, రవాణా మౌలిక వసతులు, భవిష్యత్తు జనాభా, ట్రావెల్ డిమాండ్ తదితరాల ఆధారంగా సీఎంపీ ముసాయిదాకు రూపకల్పన చేశామన్నారు. విజయవాడతోపాటు పరిసర (మిగతా 2లో)

ఎన్‌హెచ్ 65 విస్తరణకు తుది డిపిఆర్

విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్

మాట్లాడుతున్న ఎంపి శివనాథ్

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ - హైదరాబాద్ జాతీయ రహదారి ఎన్‌హెచ్ 65ను ఆరులైన్లుగా విస్తరించేందుకు తుది డిపిఆర్‌ను రూపొందించాలని ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అధికారులకు సూచించారు. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ రహదారి విస్తరణ ప్రాజెక్టుపై శుక్రవారం నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఎన్‌హెచ్ఎఐ, రెవెన్యూ, ఆర్ అండ్ బి, విజయవాడ నగరపాలక సంస్థ తదితర శాఖలతో ఐకాన్స్ ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ రూపొందించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) గురించి భాగస్వామ్య పక్షాలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈసందర్భంగా శివనాథ్ మాట్లాడుతూ హైదరాబాదు నుండి విజయవాడ సెక్షన్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను కలుపుతూ 226 కిలోమీటర్ల మేర ఎన్‌హెచ్ 65 రహదారిని ఆరు లైన్ల రహదారిగా విస్తరణ జరుగుతుందన్నారు. తెలంగాణా రాష్ట్రం మందోళ్లగూడెం గ్రామం నుండి ప్రారంభమై ప్రధానంగా చౌటుప్పల్, చిట్యాల, నార్కెట్‌పల్లి, నకిరేకల్, సూర్యారావుపేట, కోదాడ మీదుగా ఎపిలోని నందిగామ, కీసర, పరిటాల, మూలపాడు, ఇబ్రహీంపట్నం నుండి గుంటుపల్లి గ్రామం వరకు 266 కిలోమీటర్ల మేర విస్తరిస్తారని తెలిపారు. ఇబ్రహీంపట్నం నుండి గొల్లపూడి వరకు ఉండే హెవీ ట్రాఫిక్‌ను దష్టిలో (మిగతా 2లో)

స్మార్ట్ మీటర్లపై నిరసన

సిపిఎం ఆందోళనతో తొలగింపు

కండ్రికలో

ప్రజాశక్తి - విజయవాడ : అనుమతి లేకుండా ఇళ్లకు పెట్టిన స్మార్ట్ మీటర్లు తొలగించాలని డిమాండ్ చేస్తూ కండ్రికలో స్మార్ట్ మీటర్ పెట్టిన ప్లాట్ నెంబర్ 1414 ఇంటి వద్ద సిపిఎం 64వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. దీంతో విద్యుత్ అధికారులు ఆ ఇంటికి ఏర్పాటు చేసిన స్మార్ట్ మీటర్‌ను తొలగించారు. ఈకార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణరావు, సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు మాట్లాడుతూ గృహ వినియోగదారులకు ఉరితాళ్లుగా తయారైన విద్యుత్ స్మార్ట్ మీటర్లను అనుమతి లేకుండా ఇళ్లకు ఏర్పాటు చేస్తున్నారని, వీటిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకించి వాటిని పగులగొట్టాలని చెప్పిన నారా లోకేష్... అధికారంలోకి రాగానే మాట మార్చి టిడిపి కూటమి ప్రభుత్వమే స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయడం ప్రజలను మోసగించడమే అవుతుందన్నారు. అదానీ కంపెనీకి మేలు చేసేందుకు ఇలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. స్మార్ట్ మీటర్లు వల్ల ప్రజలపై మరింతగా ఆర్థిక భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం ప్రకాష్‌నగర్ ఎలక్ట్రికల్ ఎఇ రామసుందర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర నాయకులు జి.ఝాన్సీ, పి.వెంకట రెడ్డి, సావిత్రి పాల్గొన్నారు.

మధురానగర్లో

మధురానగర్‌లో...

నివాస గహాలకు అదాని ప్రీపెయిడ్ విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపును ఆపాలని డిమాండ్ చేస్తూ మధురానగర్ గద్దె బాబురావు వీధిలో స్థానికులు నిరసన తెలిపారు. స్మార్ట్ మీటర్లు బిగించొద్దని కోరుతూ ముద్రించిన స్టిక్కర్లను చేత బూని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ నాయకులు పి.కృష్ణమూర్తి, శేషయ్య, వై లక్ష్మీ, రమేష్, సీతారామయ్య పాల్గొన్నారు.

పేర్ని కుటుంబంపై అనర్హత వేటు వేయాలి

మంత్రి కొల్లు రవీంద్ర

మీడియాతో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : రేషన్ బియ్యంలో అవినీతికి పాల్పడిన, నకిలీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన పేర్ని వెంకట్రామయ్య (నాని)కుటుంబంపై ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హత వేటు వేయాలని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. టిపిపి మచిలీపట్నం నియోజకవర్గ కార్యాలయంలో ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ అరాచకాలు, అకత్యాలకు పాల్పడి.. కేసుల భయంతో వణుకుతున్న పేర్ని నానికి మతి భ్రమించినట్లుందని ఎద్దేవా చేశారు. అరెస్టు భయంతో పిచ్చిపిచ్చి ప్రేలాపణలకు పోతున్నారని విమర్శించారు. అరాచకాలకు పాల్పడి, ప్రజల్ని మభ్యబెట్టి బతికిన ఎంతోమంది కాల గర్భంలో కలిసిపోయారన్నారు. ఐదేళ్లు ప్రజల్ని పీక్కుతిని బుద్ధిమంతుడిలా సభలు పెట్టడం సిగ్గుచేటన్నారు. తప్పు చేసి దాన్ని కప్పిపెట్టుకోవడానికి బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పేదలకు ఇచ్చే ఇళ్ల స్థలాలకు దొంగ పట్టాలు సష్టించి తహశీల్దార్ కార్యాలయంలో అర్ధరాత్రి రాయిస్తుంటే తాము పట్టుకున్న విషయం, జిల్లా జాయింట్ కలక్టర్‌కు అడ్డంగా దొరికిపోయిన విషయం, వైసిపి నాయకులు వాటిని పట్టుకుని పరారైంది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. పేదల ఇళ్లపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే.. 6400 టిడ్కో ఇళ్లను ఎందుకు పంపిణీ చేయలేదన్నారు. ఇళ్ల స్థలాలు, మెడికల్ కళాశాల పేరుతో భూసేకరణ జరిపి కమీషన్లు దండుకున్నారన్నారు. అక్రమాలపై విచారిస్తున్న అధికారులను పేర్ని బెదిరిస్తున్నారని విమర్శించారు. ఆయన అక్రమాలపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జి బండి రామకృష్ణ పాల్గొన్నారు.

16న కొండపల్లి కౌన్సిల్ ప్రత్యేక సమావేశం

సీల్డ్ కవర్లోని ఫలితాల వెల్లడికి చర్యలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశం ఈనెల 16వ తేదీ ఉదయం 10 గంటలకు కౌన్సిల్ సమావేశపు హాలులో జరుగుతుందని ఎన్నికల నిర్వహణ అధికారి, విజయవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. కొండపల్లి మున్సిపల్ కౌన్సిల్‌కు 2021 నవంబర్లో పరోక్ష పద్ధతిన చైర్‌పర్సన్, రెండు వైస్ చైర్ పర్సన్ పదవులకు నిర్వహించిన ఎన్నికల ఫలితాలతో కూడిన సీల్డ్ కవర్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం ఉన్నత న్యాయస్థానం నుండి పొందినందున సంబంధిత సీల్డ్ కవర్లో నిక్షిప్తమైన ఎన్నికల ఫలితాలను ప్రకటించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

పీ4కు రెడ్‌క్రాస్ చేయూతనివ్వాలి : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పేదరిక నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన పీ4 విధానం అమలుకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చేయూతనివ్వాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కోరారు. శుక్రవారం ఏపీ రెడ్‌క్రాస్ ఛైర్మన్ వైడీ రామారావుతోపాటు ఎన్‌టీఆర్ జిల్లా కొత్త మేనేజ్‌మెంట్ కమిటీ ఛైర్మన్ డాక్టర్ జి.సమరం, వైస్ ఛైర్మన్ వెలగా జోషి, సభ్యులు... కలెక్టర్ లక్ష్మీశతో సమావేశమయ్యారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు డాక్టర్ టి.విజయలక్ష్మి, బి.బాబ్జి, డాక్టర్ ఎం.అనూరాధ, డాక్టర్ కె.రమేష్, కె.జయరాజు, కేవీ శ్రీనివాసరావు, ఎం.బలరామ్, బి.సుధాకర్, ఎన్.జోషి పాల్గొన్నారు.

యోగాలో మహిళా పారిశ్రామికవేత్తలు

ప్రజాశక్తి - విజయవాడ : యోగాంధ్ర మాసోత్సవంలో భాగంగా శుక్రవారం బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో మహిళా పారిశ్రామికవేత్తలతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ యోగాసనాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పనికి ముందు కార్మికులు యోగా చేసుకునేందుకు పారిశ్రామికవేత్తలు సమయం కేటాయించాలన్నారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రన్యూర్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఎలిప్) కార్యదర్శి కె.కనకదుర్గా, ఫెడరేషన్ ఆఫ్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ అధ్యక్షులు వి.మురళీకష్ణ, దళిత్ ఇడియన్ ఇండస్ట్రీస్ ఛాంబర్ ఆఫ్ కామార్స్ జిల్లా కో ఆర్డినేటర్ రాజామణి, జెఆర్‌డి టాటా అసోసియేషన్ ఛైర్మన్ వినోద్, ఇండస్ట్రీస్ జిఎం బి.సాంబయ్య, ఏపి ఎస్ఐసి జోనల్ మేనేజర్ బాబ్జి, డిఆర్‌డిఏ పీడీ నాంచారయ్య, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ శ్రీనివాసరావు, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.సుహాసిని, జిల్లా ఆయుష్ యోగాంధ్ర నోడల్ అధికారి డాక్టర్ వి.రాణి, ఆయుష్ అధికారి డాక్టర్ రామత్లేహి, ఎన్‌టిఆర్ వైద్య సేవా ట్రస్ట్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ జె.సుమన్, డాక్టర్ రత్నప్రియదర్శిని, యోగా శిక్షకులు సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ యుగేందర్ పాల్గొన్నారు.

శాతవాహన కళాశాలను పునర్నిర్మించాలి

ప్రజాశక్తి - విజయవాడ : రాత్రికి రాత్రి శాతవాహన కళాశాలను కూల్చివేసిన ఘటనలో బాధ్యులపై చర్యలు చేపట్టాలని, కళాశాలను పునర్నిర్మించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ఆ కళాశాల పరిరక్షణ కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం స్థానిక కళాశాల వద్ద కమిటీ ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. కళాశాలను పునర్నిర్మించాలని, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని నినాదాలు చేశారు. అనంతరం కమిటీ కన్వీనర్, పూర్వ ప్రిన్సిపాల్ ఉయ్యూరు సాంబిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ 70వ దశకంలో ఏర్పడిన కళాశాల ద్వారా కొన్ని వేల మంది విద్యార్థులు చదువుకున్నారని, ఒకానొక దశలో ప్రముఖ సినీనటి హేమామాలిని నత్య ప్రదర్శన ద్వారా వచ్చిన డబ్బులు, విద్యార్థులు చెల్లించిన డబ్బులతోనే ఈ స్థలం కళాశాల పరమైందని గుర్తు చేశారు. కో కన్వీనర్ డి.విష్ణువర్ధన్, మోతుకూరి అరుణ కుమార్ మాట్లాడుతూ ఈనెల 15న జరిగే ఆత్మీయ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణను నిర్ణయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బై పూడి నాగేశ్వరరావు, సైనుద్దీన్, శ్రీనివాసరావు, రవి కిరణ్, హేమాద్రి, వాలేశ్వరరావు పాల్గొన్నారు.

కొండపై అనధికార కట్టడాలను తొలగించండి

విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాశక్తి - విజయవాడ : కొండపై ఉన్న అనధికార కట్టడాలను తొలగించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. వన్‌టౌన్, పంజా సెంటర్, చిట్టినగర్, కేఎల్ రావు పార్క్, సివిఆర్ ఫ్లై ఓవర్, పైపుల్ రోడ్, అజిత్ సింగ్ నగర్ ఎక్సెల్ ప్లాంట్ ప్రాంతాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు.

డీజీ లక్ష్మి పథకంపై అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ : పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా - విజయవాడ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.వెంకట నారాయణ కొత్తగా ఎన్నుకున్న డీజీ లక్ష్మిలకు అవగాహన, శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఇలు డాక్టర్ ఫణి కుమార్, సుజాత, సిఎస్‌సి జిల్లా కో ఆర్డినేటర్ బాజీ షాహీద్, డిఆర్‌పి రెడ్డిలత, డిఇఒ ద్రాక్షాయని పాల్గొన్నారు.

38 మందికి జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ : 5వ ట్రాఫిక్ పోలీసులు మొత్తం 38 కేసుల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన నిందితులను శుక్రవారం ఆరో అడిషనల్ జ్యుడిషల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో ప్రవేశపెట్టారు. న్యాయమూర్తి లెనిన్ బాబు మొత్తం 38 మందిలో 19 మందికి ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున రూ.2.85 లక్షలు, మిగిలిన 19 మందికి ఒక్కొక్కరిక ిరూ.10 వేల చొప్పున రూ.1.90 లక్షలు, మొత్తం 38 మందికి రూ.4.75 లక్షల మేర జరిమానా విధించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - విజయవాడ : వాంబేకాలనీ కాలనీ 11 కెవి ఫీడర్ మెయింటెనెన్స్ సందర్భంగా శని వారం ఉదయం 8 నుండి 10 గంటల వరకు వాంబేకాలనీ ఎ, బి, సి, డి, ఇ, ఎఫ్, జి బ్లాక్‌లు, డిస్నీల్యాండ్ రోడ్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విజయవాడ పట్టణ ఇఇ పి.రవీంద్ర బాబు తెలిపారు.

పేరు మార్పు / సవరణ

నేను పొన్నాడ శ్రీ దుర్గా D/o పొన్నాడ నారాయణరావు (లేట్), నివాసం : డోర్ నెం. 20-4/1-1/1, న్యూ రాజరాజేశ్వరి పేట, సుబ్బరాజు నగర్, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా. ప్రస్తుతం నా ఆధార్‌లో నా పేరు పొన్నాడ శ్రీ దుర్గా అని నమోదు కాబడినది. ఇప్పుడు జ్యోతిష్యం రీత్యా నా పేరును **పొన్నాడ రోసీ రెనెయ** D/o **పొన్నాడ నారాయణరావు** (లేట్) **(Ponnada Rosie Reneya, D/o Ponnada Narayana Rao (late))** గా మార్పు చేయుట జరిగినది. కావున నేటి నుండి నాపేరును **పొన్నాడ రోసీ రెనెయ** గా పిలవబడును. ఆధార్ మరియు భవిష్యత్ సవరణల కొరకు మార్చుబడినది.

మొదటిపేజీ తరువాయి

రీ సర్వే గ్రామాల్లో రైతులకు రుణాలు లేనట్లే..

చేయించింది. భూముల హద్దులు తేల్చింది. ఎవరికైనా ఇబ్బంది ఉంటే వారి వివరాలు నమోదు చేసుకుని తర్వాత భూ సమస్యలను పరిష్కరించి వాస్తవంగా ఉన్న భూమిని రికార్డుల్లో ఎక్కించారు. ఇక్కడ వరకు బాగానే ఉంది. అయితే రైతులకు పాస్ పుస్తకాలు ఇవ్వలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కూడా రైతులకు పాస్ పుస్తకాలు ఇవ్వడానికి నిరాకరిస్తోంది. రైతులు రుణాలు పొందడానికి ఇదో పెద్ద అడ్డంకిగా మారింది. పాస్ పుస్తకం లేకుండా రుణాలు ఇవ్వడానికి ఏ బ్యాంకు అధికారీ ముందుకు రావడం లేదు. ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు పెట్టుబడి కోసం బ్యాంకుల వద్దకు వెళుతున్నారు. తమ భూములకు సంబంధించిన కాగితాలు ఇచ్చినా పాస్ పుస్తకం లేకపోతే రుణం రాదని బ్యాంకర్లు చెబుతున్నారు. రెవెన్యూ అధికారుల వద్దకు వెళితే రీ సర్వే జరిగిన గ్రామాల్లో పాస్ పుస్తకం ఇవ్వొద్దని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని సెలవిస్తున్నారు. ఎందుకలా చేస్తున్నారో అర్థం కాక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గన్నవరం మండలంలో 17,500 ఎకరాల్లో వరి సాగుతోంది. మెట్ట గ్రామాల్లోని 10 వేల ఎకరాల్లో వాణిజ్య పంటలు వేస్తున్నారు. 29 వేల ఎకరాల భూమి ఉంది. చెరువుల భూములు 2వేల ఎకరాలున్నాయి. ఈ భూములకు బ్యాంకులు రుణాలు ఇస్తేనే వ్యవసాయం చేసే పరిస్థితి ఉంది. ముఖ్యంగా గ్రామాల్లోని కో ఆపరేటివ్ బ్యాంకులు రుణాలు ఇచ్చి రైతులను ఆదుకుంటున్నాయి. ఈ క్రమంలో పాస్ పుస్తకాలు లేకుంటే రుణం ఇవ్వడం సాధ్యం కాదని బ్యాంకర్లు చెబుతున్నారు. నిబంధనలు ఆ విధంగా ఉన్నట్లుగా మేనేజర్లు సెలవిస్తున్నారు. ముఖ్యంగా రైతుల భూముల వివరాలు రెవెన్యూ రికార్డుల్లో ఉన్నా, అడంగల్లు రైతుల పేర్లు చూపిస్తున్నా రుణం ఇవ్వడానికి కుదరదని అంటున్నారు. ప్రస్తుతం పది రోజుల నుంచి బ్యాంకుల చుట్టూ రైతులు తిరుగుతూనే ఉన్నారు. పాస్ పుస్తకం తప్పనిసరి అని బ్యాంకు మేనేజర్లు చెప్పడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మరోవైపు కౌలు రైతుల పరిస్థితి అర్థం కాకుండా ఉంది. కౌలు కార్డులు చాలామందికి రాలేదు. వారికి బ్యాంకుల్లో రుణం అందని పరిస్థితి నెలకొంది. గన్నవరం మండలంలో కో-ఆపరేటివ్ బ్యాంకులు 10 ఉన్నాయి. సెంట్రల్ బ్యాంకు ఒకటి ఉంది. పలు కమర్షియల్ బ్యాంకులూ ఉన్నాయి. ఈ బ్యాంకుల్లో ప్రస్తుతం రైతులకు రుణాలు ఇవ్వడం లేదు. రుణం లేకుండా వ్యవసాయం ఎలా చేయాలని రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తమకు పాస్ పుస్తకాలు జారీ చేసి రుణాల సమస్య పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు. లేకపోతే పాసు పుస్తకాలతో సంబంధం లేకుండా రుణాలు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మరోవైపు ప్రభుత్వం రైతుల ఖాతాల్లో రైతు భరోసా జమ చేయలేదు. ఎప్పుడు జమ చేస్తుందో తెలియడం లేదు.

పాస్ పుస్తకంతో సంబంధం లేకుండా రుణాలిప్పించాలి : కె.దుర్గారావు, రైతు, తెంపల్లి

పాస్ పుస్తకంతో సంబంధం లేకుండా రైతులకు బ్యాంకుల నుంచి రుణాలు మంజూరు చేసేందుకు ప్రభుత్వం ఆదేశాలివ్వాలి. అలా చేయకుంటే వ్యవసాయం చేయడం చాలా కష్టం అవుతుంది. ఇప్పటికే రైతులు పెట్టుబడి సాయం కోసం ఎదురుచూడాల్సి వస్తోంది. రీ సర్వే గ్రామాల్లో ప్రభుత్వం రైతులకు పాస్ పుస్తకాలు జారీ చేయలేదు. దానిని సాకుగా చూపి రుణాలు ఇవ్వకుండా నిలుపుదల చేయడం సరికాదు.

ప్రభుత్వ నిర్ణయం మార్చుకోవాలి : కొలుసు శ్రీమన్నారాయణ, రైతు, కొత్తగూడెం

రీసర్వే జరిగిన గ్రామాల్లో పాస్ పుస్తకాలు ఇవ్వకూడదని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే మార్చుకోవాలి. పాస్ పుస్తకాలు లేవనే సాకుతో బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. ఇలాగైతే పేద రైతులు ఏ విధంగా వ్యవసాయం చేస్తారు ? ప్రభుత్వం కొత్త పాసుపుస్తకాలు వెంటనే ఇవ్వాలి. ముందుగా పాసు పుస్తకాలతో సంబంధం లేకుండా బ్యాంకర్లు రుణాలు ఇవ్వాలని ఆదేశాలివ్వాలి.

మెట్రోపై సిఎంపికి తుదిరూపు

ప్రాంతాలకు సంబంధించి రహదారుల నెట్‌వర్క్, ప్రజా రవాణా, మార్గాలు, రిజిస్టర్డ్ వాహనాలు తదితర అంశాలతోపాటు రహదారి ప్రమాదాలను సైతం విశ్లేషించినట్లు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ కాంప్రెహెన్సివ్ మొబిలిటీ ప్లాన్ రూపకల్పన తుదిదశకు చేరుకుందన్నారు. మెట్రో రైలు ప్రాజెక్టులో భాగంగా ఫేజ్-1 కారిడార్ 1ఏ (గన్నవరం-పీఎన్‌బీఎస్), కారిడార్ 1బీ (పీఎన్‌బీఎస్-పెనమలూరు) భూ సేకరణ ప్రక్రియకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కృష్ణాజిల్లా కలెక్టర్ డికె.బాలాజీ మాట్లాడుతూ తమ జిల్లా పరిధిలోని మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించిన అంశాల్లో సహాయసహకారాలు అందిస్తామని చెప్పారు. ఈసమావేశంలో ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ ఎంఎల్‌కే రెడ్డి, డీసీపీ ఎం.కష్ణమూర్తి నాయుడు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ 65 విస్తరణకు తుది డిపిఆర్

పెట్టుకోవాలన్నారు. బెంజిసర్కిల్ నుండి ఆటోనగర్ వరకు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, దీంతో వర్షం నీరు రహదారులపై ప్రవహిస్తోందని అన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని ఎన్‌హెచ్ఎఐ అధికారులకు సూచించారు. నోవాటెల్ హోటల్ వద్ద సర్వీస్ రోడ్డుకు అలైన్మెంట్ పూర్తయిందని, ఎన్‌హెచ్ఎఐ అధికారులకు పొజిషన్ హ్యాండోవర్ చేయాలని అన్నారు. కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ సంబంధిత శాఖల సమన్వయంతో విస్తరణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. భూసేకరణ జరుపుతామన్నారు. ఈసమావేశంలో జెసి ఎస్.ఇలక్కియ, విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర, డిఆర్ఒ ఎం.లక్ష్మీనరసింహం, ఎంఎల్ఎలు గద్దె రామ్మోహనరావు, శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), వసంత కష్ణ ప్రసాద్, తంగిరాల సౌమ్య, ట్రాఫిక్ డిసిపి ఎం.కష్ణమూర్తి నాయుడు, ఎన్‌హెచ్ఎఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.విద్యాసాగర్, నందిగామ ఆర్‌డీవో కె.బాలకష్ణ, ఆర్అండ్‌బి ఎస్ఈ జీబీ భాస్కరరావు, సంబంధిత మండలాల తహశీల్దార్లు పాల్గొన్నారు.

గ్రీన్‌ఫీల్డ్ హైవే బాధిత రైతుల సమస్యలను పరిష్కరించండి

కలెక్టర్‌కు ఎంఎల్ఎ వసంత విజ్ఞప్తి

ప్రజాశక్తి - మైలవరం, జి.కొండూరు : గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవేకు భూములు ఇచ్చిన రైతుల సమస్యలపై ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశను శుక్రవారం మైలవరం ఎంఎల్ఎ వసంత కృష్ణప్రసాద్ విజయవాడలోని కలెక్టరేట్లో కలిశారు. నాగపూర్ నుంచి అమరావతి వరకు నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణానికి భూములను ఇచ్చిన రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. బి ఫామ్ భూములు ఇచ్చిన రైతులకు కూడా వెంటనే నష్టపరిహారం విడుదల చేయాలని కోరారు. అలాగే జాతీయ రహదారుల విభాగం అధికారులతోనూ ఎంఎల్ఎ వసంత సమావేశమై పలు సమస్యలను ప్రస్తావించారు. జి.కొండూరు మండలం మునగపాడు, తదితర గ్రామాల రైతులు పాల్గొన్నారు.

NOTICE

Before the Honourable Andhra Pradesh State Wakf Tribunal: at Kurnool.
O.S.No. 6/2024

Between:
Mazlum Shah Darvesh
Takia & Masjid-Wakf,
Rep by its Mutavalli,
Syed Gulam Gouse - Plaintiff
AND
Champathlal Babulal
Jain and 10 others - Defendants
Smt. Kantamaneni (Cherukuri)
Rupa Lavanya
W/o. Madhusudhana Rao
Guntupalli Village,
Ibrahimpatnam Mandal, NTR Dist.

పై నెంబరులో 7వ ప్రతివాది హాజరు నిమిత్తం ది. 20-06-2025వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున, పైన తెలిపిన ప్రతివాది వాయిదా తేదీనాడు పై కోర్టు నందు ఉదయం గం॥ 10-30 ని॥లకు మీరు స్వయంగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల మీకు పరోక్షంగా కోర్టువారు తీర్మానించగలరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఇట్లు
MOHAMMAD AARIF
Advocate
Machavaram, Vijayawada-4.
Cell : 98483 33233
వాయిదా తేది: 20-06-2025

GOVERNMENT OF ANDHRA PRADESH
GUDIVADA MUNICIPALITY

e Procurement Notice
Roc.No.844/2025/E1,Dt.13-06-2025

Name of the works : Providing 110mm OD HDPE pipelines, Inter connections Distribution pipelines in ward no :11&10, Rasing CC, Road etc.,in Gudivada Municipality

Total Estimate Amount Value :- Rs.22.21 Lakhs/-

Bid Document Download start Date :- 16 .06.2025 at 3.00 PM.
Last Date / Time of Receipt of Tender :- 23.06.2025 at 3.30 PM

Name of the Address :
Municipal Commissioner, Gudivada Municipality.
PIN CODE No. 521 301
Phone No. : 9849905821, Mobile No : 9849907219
Further Details can be seen @ e Procurement Market Place.
www.apeprocurement.gov.in.

Sd/- Commissioner,
Gudivada Municipality.

పేర్ని నాని వ్యాఖ్యలకు ఖండన

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మాజీ మంత్రి, వైసీపీ కృష్ణాజిల్లా అధ్యక్షులు పేర్ని వెంకట్రామయ్య (నాని) వ్యాఖ్యలను జిల్లా పోలీస్ అధికారుల సంఘం ఖండించింది. ఈ గురువారం పేర్ని నాని మచిలీపట్నంలో వైఎస్ఆర్ సీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో పేర్ని నాని రేషన్ బియ్యం మాయం కేసు విచారణాధికారి అయిన ఆర్ పేట సీఐపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై జిల్లా పోలీస్ అధికారుల సంఘం తీవ్రంగా ఖండించింది. బందరు తాలూకా పోలీస్ స్టేషన్ లో నమోదు కాబడిన రేషన్ బియ్యం దుర్వినియోగం చేసిన కేసులో పేర్ని నాని సతీమణి జయసుధ ప్రధాన ముద్దాయిగా ఉన్నారు. న్యాయస్థానం ఆదేశాల మేరకు జనవరి 1వ తేదీన పేర్ని నాని సతీమణిని విచారించారని, అయితే విచారణ సమయంలో సీఐ ఇబ్బందులకు గురి చేశారని పేర్ని నాని సీఐపై ఇష్టం వచ్చినట్లుగా పరుష పదజాలంతో, బెదిరించే ధోరణిలో చేసిన వ్యాఖ్యలను జిల్లా అధ్యక్షులు జి జయపాల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మస్తాన్ ఖాన్ ఖండించారు. కోర్టు ఉత్తర్వులకు లోబడి జయసుధను దర్యాప్తు అధికారి అయిన సీఐ జయసుధకు నోటీస్ ఇచ్చి దర్యాప్తుకి పిలిపించి వారి అడ్వకేట్, ఉమన్ ఎస్ఐ, మధ్యవర్తుల సమక్షంలో కేసుకు సంబంధించిన విషయాలను విచారించి, వారి సందేహాలను నివృత్తి చేసుకొని, ఆమె స్టేట్ మెంట్ ను మధ్యవర్తుల చేత వీడియోగ్రఫీ సమక్షంలో రికార్డ్ చేశారన్నారు. జయసుధ స్టేట్మెంట్ ను న్యాయస్థానం వారికి కూడా సమర్పించారన్నారు. దర్యాప్తుధికారి జయసుధను విచారించే సమయంలో అసభ్యకరంగా మాట్లాడడం గానీ, ఆమెను అగౌరపరిచే విధంగా గానీ ప్రవర్తించలేదన్నారు. కానీ పేర్ని నాని మాత్రం వక్రీకరించి తనకు అనుకూలంగా మరలచుకొని దర్యాప్తు అధికారిని ఏకవచనంతో సంబోధించడమే కాకుండా ఒక వాతకు 10 వాతలు పెడతానని బెదిరించడం సరైనది కాదన్నారు.

మాట్లాడుతున్న పోలీసులు

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వడ్లమన్నాడు గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వి క్యూబ్ ఫౌండేషన్ అధినేత పామర్తి వీర రాఘవులు మరియు మోదుగుమూడి అంకాలరావు ఆధ్వర్యంలో నోటు బుక్స్‌ను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంధ్రపు శ్రీనివాసరావు , ఉపాధ్యాయులు, వి క్యూబ్ ఫౌండేషన్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న ఉపాధి కూలీలు

ఉపాధి కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-గన్నవరం : ప్రతి కుటుంబానికి 200 రోజులు పని కల్పించాలని, పలుగు, పారా ప్లేస్లిపలు తట్ట ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సూరంపల్లి సచివాలయం దగ్గర ధర్నా నిర్వహించారు. ఉపాధి కూలీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తాతాబ్బాయి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కె.వెంకటేశ్వరావు, అంజయ్య, రమేష్, ఏడుకొండలు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - గుడివాడ : తారకరామ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం భాస్కర్ థియేటర్ రోడ్డు మొదటిలో ఉన్న చిన్నం గంగాధర్‌రావు ఇంటి వద్ద తారకరామా వాకర్స్ క్లబ్ గుడివాడ అధ్యక్షులు మెరుగుమాల బ్రహ్మయ్య ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బచ్చు రాధాకష్ణ, సభ్యులు పిన్నమనేని వేణుగోపాలరావు, తమ్మినేని రామమోహనరావు, దొరడ్ల శ్యాంబాబు, కేదారి రాఘవయ్య, ఉరిమి సురేంద్ర పాల్గొన్నారు.

స్కూల్ తరలించొద్దని తల్లిదండ్రుల వినతి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : నూతన విద్యా విధానంలో భాగంగా గుడ్లవల్లేరు మండలం కవుతరం పెద్ద హరిజనవాడలోని సోషల్ వెల్ఫేర్ స్కూల్లో 3,4,5 తరగతులు వేరే స్కూలుకి తరలించడానికి తల్లిదండ్రులు శుక్రవారం వ్యతిరేకించారు. అలా తరలించొద్దు మా తరగతులు మాకే ఉంచండి అని అక్కడ విద్యార్థులు తల్లిదండ్రులు గత కొంతకాలంగా పోరాటం చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో భాగంగా ఆ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు గుడ్లవల్లేరు ఎంఈఓ ఆఫీస్ కు వెళ్ళగా అధికారులు అందుబాటులో లేకపోవడంతో వారి సమస్యను సమస్యని ఎండిఓ టి విజయ సారథి విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో కోటప్రోలు నాగు , ప్రసన్న కుమారి అరుణ కుమారి భార్గవి పద్మశ్రీ, దుర్గాభవాని, నాగిని రత్నకుమారి , కపాంజలి, కొండ ప్రతాప్, రాజశేఖర్ లలిత వీరబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు సత్కారం

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండలం పెందురులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009వ సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థి ఎర్రంశెట్టి సాయి శ్రీనివాస్ గుజరాత్‌లోని జిఎఫ్సిఎల్ లో సైంటిస్ట్‌గా సెలెక్ట్ అయినందుకు పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు మాగంటి నాగబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈరోజు ఇంత ఉన్నతి స్థాయిలో శాస్త్రవేత్తగా ఎదగడం గర్వంగా ఉందన్నారు. అనంతరం 2024-25 లో 10వ తరగతిలో పెందూరు ఉన్నత పాఠశాల నుంచి 500 కు పైగా మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులకు పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు సత్కారించారు. కేసిరెడ్డి నాగేశ్వరావు ఆ విద్యార్థులకు 11 వేల రూపాయలు ప్రోత్సాహక నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు మాదాసు శకుంతల, ఎస్ఎంసి చైర్మన్ ప్రతి రామారావు, మాజీ సర్పంచులు బండారు సత్యనారా యణ, ప్రతీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులను సత్కరిస్తున్న దృశ్యం

యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-ఘంటసాల : ప్రతిరోజు యోగా సాధన చేసి శారీరక, మానసిక ఆరోగ్యం పొందాలని అవనిగడ్డ నియోజకవర్గ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం ఘంటసాల మండలంలో ప్రముఖ బౌద్ధ క్షేత్రమైన ఘంటసాల గ్రామంలోని బౌద్ధ స్తూపం వద్ద యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావు ఇతర అధికారులు ఉత్సాహంగా పాల్గొని ప్రజలతోపాటు సామూహిక యోగాసనాలు నిర్వహించారు. ప్రత్యేక వేదిక నుండి యోగా శిక్షకులు రెబ్బా పోతన శాస్త్రి ఆసనాలు వేసే విధానాన్ని చూపుతూ యోగాసనాలు వేయించి యోగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర కలిగి పవిత్రమైన బౌద్ధారామంలో యోగా కార్యక్రమం నిర్వహించడం ఈ ప్రాంతానికి ఎంతో గర్వకారణం అన్నారు. డిఆర్ఓ కే చంద్రశేఖరరావు మాట్లాడుతూ ప్రజలందరూ యోగా ప్రాముఖ్యతను తెలుసుకొని, వారి జీవనశైలిలో భాగం చేసుకోవాలని కోరారు. బందరు ఆర్డిఓ కే స్వాతి, అవనిగడ్డ సబ్ డివిజన్ డిఎస్పీ టి విద్యశ్రీ, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, జిల్లా పర్యాటక శాఖ అధికారి జి రామలక్ష్మణరావు, మెప్మా పిడి సాయిబాబు, ఎంపీడీవో సుబ్బారావు పాల్గొన్నారు.

గుడివాడలో యోగా శిక్షణ

ప్రజాశక్తి - గుడివాడ : అంతర్జాతీయ యోగా దినోత్సవం వరకు భారత్ వికాస్ పరిషత్ గుడివాడ శాఖ, ది గుడివాడ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం గుడివాడ క్లబ్‌లో యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు వర్రే లీలావతి హాజరయిన సభ్యులకు యోగాసనాలలో సూర్య నమస్కారాలు, ప్రాధాన్యత, శ్వాస మీద ధ్యాసకు సంబంధించిన అభ్యాసన వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఆదిరాజు వెంకటేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి పినపాల చంద్రశేఖర్, యోగా విభాగం కన్వీనర్ చందన లీలాశ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

యోగాసనాలు వేస్తున్న బుద్ధప్రసాద్, డిఆర్ఓ తదితరులు

కారు ఢీకొని యువకుడి మృతి

ప్రజాశక్తి-బంటుమిల్లి : కారు ఢీకొని యువకుడి మృతిచెందిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం కృత్తివెన్ను మండలం, మునిపెడ గ్రామంకు చెందిన కాకర ఫణి (32) ద్విచక్ర వాహనంపై బంటుమిల్లిలోని ఓ బ్యాంకులో వెళ్లి పనిచూస్తుకొని ఇంటికి వస్తున్నాడు. అదే సమయంలో మొగల్తూరు మండలం నుంచి బంటుమిల్లికి వస్తున్న కారు ఫణి ద్విచక్రవాహాన్ని ఢీకొనగా అతని అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుని భార్య కాకర మౌనిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బంటుమిల్లి ఎస్ఐ గణేష్ కుమార్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బందరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మతుడికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

వీలునామా రిజిస్ట్రేషన్ రద్దు

ప్రజాశక్తి-ఉయ్యూరు : గండిగుంటలో సుమారు 10 సెంట్ల గ్రామకంఠం పంచాయతీ భూమిని తన తల్లి నుంచి వీలునామా ద్వారా ముక్కామల శాయోజీరావు చేయించుకున్న రిజిస్ట్రేషన్ రద్దు చేస్తున్నట్లు ఉయ్యూరు సబ్ రిజిస్ట్రార్ సూర్యనారాయణ శుక్రవారం తెలిపారు. పంచాయతీ ఆస్థిని అక్రమించుకుని రిజిస్ట్రేన్ చేయించుకోవడానికి సంబంధించి గ్రామపంచాయతీ కార్యదర్శి ఇచ్చిన నోటీసు ఇవ్వగా రిజిస్ట్రేన్ రద్దు చేసుకుంటున్నట్టు శాయోజీరావు లిఖితపూర్వకంగా కార్యదర్శికి తెలిపారు.. ఆమేర రిజిస్ట్రేషన్ రద్దుచేసుకున్నట్టు కార్యదర్శి శ్రీకుమారరావు తెలిపారు.

మొవ్వ ఎంపిడిఒ బదిలీ

ప్రజాశక్తి-మొవ్వ : పామర్రు నియోజకవర్గంలోని మొవ్వ ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న జే. విమాదేవి బదిలీ అయ్యారు. ఆమె ఇదే నియోజకవర్గంలోని పెదపారుపూడి ఎంపీడీవోగా బదిలీ అయ్యారు. ఈమె గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల అనంతరం అక్టోబర్ 4వతారీఖున ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టారు. ఆమె సోమవారం రిలీవ్ అవుతారని తెలిపారు.

వ్యవసాయ అధికారి బదిలీ : మొవ్వ మండల వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తున్న కంచర్ల శివప్రసాద్ గన్నవరం మండలం వ్యవసాయాధికారిగా బదిలీ అయ్యారు. సాధారణ బదిలీల భాగంగా బదిలీ అయిన శివప్రసాద్ 2017 జూన్‌లో మొవ్వ ఏ.ఓ.గా బాధ్యతలు చేపట్టారు. ఈయన స్థానంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలో ఏఓ ఉన్న సురేష్ నాయక్ బాధ్యతలు చేపట్టనున్నారు.

ఇసుక క్వారీ రహదారులకు గండి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలో నార్త్ వల్లూరు, రొయ్యూరు ఇసుక క్వారీలకు గండి కొట్టించామని తాసిల్దార్ కుసుమకుమారి తెలిపారు. కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశాల అనుసారం నదిలో నుండి ఇసుక తోలకాలు నిలిపివేసేందుకు క్వారీ లోని రహదారుల నుండి లారీలు ట్రాక్టర్లు వంటి వాహనాలు నడవకుండా గండి కొట్టించామని తెలిపారు. రుతుపవనాల సమయంలో నదీపాలల్లో నుండి ఇసుక తోలకాలు నిలిపివేయాలనే జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల అనుసారం అక్టోబర్ 15వ తేదీ వరకు ఇసుక తోలకాలు నిలిపివేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాలను మీరి ఎవరు ఇసుక, బుసక అలాంటివి తోలకూడదని, తోలిన వారిపై చట్టపైనమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మూతబడిన రక్త నిల్వల కేంద్రం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణ ప్రభుత్వ వైద్యశాలలో రక్త నిల్వల కేంద్రం సుమారు 15 రోజుల నుండి మూతపడిందని తెలుస్తోంది. పలు అభియోగాలు దృష్టిలో పెట్టుకొని దీనిలో పనిచేస్తున్న ఇద్దరు వ్యక్తులను జిల్లా వైద్య శాఖ అధికారులు తొలగించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జగ్గయ్యపేట పట్టణ వైద్యశాలలో రక్త నిల్వల కేంద్రంలో పనిచేస్తున్న వారిపై వచ్చిన ఆరోపణలతో పట్టణంలో గల పలు ప్రైవేటు ల్యాబ్‌లను, ప్రైవేటు వైద్యశాలను సైతం జిల్లా అధికారులు తనిఖీలు చేసినట్లు తెలుస్తోంది. అసలే జగ్గయ్యపేట పట్టణం కేంద్రంలో గల ప్రభుత్వ వైద్యశాల చుట్టు పక్కల ప్రమాదాలు సంభవించి అత్యవసరంగా క్షతగాత్రులకు రక్తం దానం ఎంతో అవసరమౌతుంది. గతంలో దొడ్డి దారిన రక్త నిల్వల ప్రైవేటు దందాను నివారించడానికి జగ్గయ్యపేట పట్టణం ప్రభుత్వ వైద్యశాలలో దాతల నుండి రక్తాన్ని సేకరించి వాటిని భద్రపరుచుటకు ప్రభుత్వం రక్త నిల్వల కేంద్రాని గత కొన్ని సంవత్సరాల క్రితం ఏర్పాటు చేయడం జరిగింది. దీనిని ఆసకాగా తీసుకున్న కొందరు వ్యక్తులు సిబ్బందితో కలిసి ప్రభుత్వ రక్త నిల్వల కేంద్రాని పక్కదారి పట్టించేలా చేయడంతో వ్యవహారం కాస్త బయటకు పొక్కడం, సిబ్బంది మధ్య పలు విభేదాలతో అధికారులు తల్లలు పట్టుకొని, పలుమార్లు విచారణ చేపట్టినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. దీంతో సిబ్బందిని తొలగించడంతో రక్త నిల్వ కేంద్రం సుమారు 15 రోజుల నుండి మూతపడి అత్యవసర సేవకు దూరమైంది. ప్రభుత్వం వెంటనే జగ్గయ్యపేట పట్టణ ప్రభుత్వ వైద్యశాలలోని రక్త నిల్వల కేంద్రంలో సిబ్బందిని ఏర్పాటు చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

స్కీమ్ వర్కర్లకు పథకాలు అమలు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి-తిరువూరు: గౌరవ వేతనం పొందుతున్న అంగన్వాడీ కార్యకర్తలు, ఔట్ సోర్సింగ్ కార్మికుల పిల్లలకు కూడా తల్లికి వందనం,

ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపచేయాలని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్.సిహెచ్.సుప్రజ డిమాండ్ చేశారు. తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం అంగన్వాడీ కార్యకర్తల సమావేశం ఎన్.నాగమణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.12,500 గౌరవ వేతనం తీసుకునే అంగన్వాడి కార్యకర్తలు ప్రభుత్వ ఉద్యోగులు కాదన్నారు. చాలీచాలని జీతాలతో జీవిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు నెలనెల గౌరవ వేతనం కూడా రాక తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం వారిని ప్రభుత్వ ఉద్యోగులని చెప్పటం దుర్మార్గమన్నారు. తల్లికి వందనం వర్తింపచేయాలని ఈ నెల 16న ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా జరగనుందని, ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు, ఆకుల రవి పాల్గొన్నారు.

పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-వత్సవాయి: వత్సవాయి మండలం పోలంపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో పాఠశాల రీ ఓపెనింగ్ సందర్భంగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. గ్రామ సీనియర్ నాయకులు సూర్యనారాయణ, యువ నాయకుడు దారెల్లి చిరంజీవి, టిడిపి సీనియర్ నాయకుడు కట్ల ప్రసాద్, సిపిఎం గ్రామ అధ్యక్షుడు శేఖర్, పోలంపల్లి ప్రెసిడెంట్ మాడుగుల లాజరు, స్కూల్ చైర్మన్ నాగమణి, దారెల్లి రాజా తదితరులు పాల్గొన్నారు.

ఎపి హోటల్ అసోసియేషన్ అధ్యక్షునిగా రవి ఎన్నిక

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఆంధ్రప్రదేశ్ హోటల్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా పర్వతనేని రవిని ఎన్నుకుంటూ అసోసియేషన్ ఏకగ్రీవంగా తీర్మానించారు. ఆంధ్రప్రదేశ్ హెూటల్స్ అసోసియేషన్ అత్యవసర కార్యవర్గ సమావేశం గాయత్రీ నగర్‌లోని ఆంత్రా హోటల్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి అసోసియేషన్ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ సెక్రటరీ మెట్ట నాగరాజు మాట్లాడుతూ అసోసియేషన్ అధ్యక్షుడు రామిశెట్టి వీర స్వామి ఇటీవల కొత్తగా 'ఆంధ్రప్రదేశ్ స్టార్ హోటల్స్ అసోసియేషన్' అనే పేరుతో మరో అసోసియేషన్ ను ఏర్పాటు చేశారని తెలిపారు. ఇప్పటికే ఒక అసోసియేషన్ ఉన్న సమయంలో, అదే అసోసియేషన్‌కు అధ్యక్షుడిగా ఉన్న ఆయన మరో సంఘాన్ని ఏర్పాటు చేయడం సరైన చర్య కాదని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో రామిశెట్టి వీర స్వామి అధ్యక్ష పదవికి రాజీనామా చేయగా, అసోసియేషన్ ఆ రాజీనామాను వెంటనే ఆమోదించిందనీ తెలిపారు. మూడునెలల్లో పదవీకాలం ముగియనున్న పరిస్థితిలో, ఆయన వ్యక్తిగత ప్రయోజనాల కోసమే కొత్త సంఘం ఏర్పాటు చేశారని అభిప్రాయపడ్డారు. అసోసియేషన్ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించినందున రామిశెట్టి వీర స్వామిని అసోసియేషన్ నుండి తొలగించేందుకు కార్యవర్గం తీర్మానం చేసి ఆమోదించిందని వెల్లడించారు. అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా పర్వతనేని రవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఇప్పటివరకు వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేసిన తాను నూతన కార్యవర్గం ఏర్పడే వరకు అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తారని నూతన అధ్యక్షుడు పర్వతనేని రవి తెలిపారు. ఈ సమావేశంలో అసోసియేషన్ కార్యనిర్వాక కార్యదర్శి రఘువీర్, రాష్ట్ర కోశాధికారి పూర్ణచంద్, సభ్యులు పాల్గొన్నారు.

దుర్గగుడిలో ప్రత్యేక ఉత్సవాలకు సన్నద్ధత

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: ఇంద్రకీలాద్రిపై ఆషాఢమాసం సందర్భంగా జరిపే ప్రత్యేక ఉత్సవాల నిర్వహణకు సన్నద్ధం కావాలని ఆలయ కార్యనిర్వహణాధికారి వి. కె.శీనానాయక్ అన్నారు. శుక్రవారం మహా మండపంలో ఆలయ వైదిక సిబ్బంది, కార్యాలయ సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఈ 26 నుంచి జూలై 24 వరకు అమ్మవారికి ఆషాఢ సారె సమర్పణ, జూన్ 26 నుండి జూలై 4 వరకు వారాహి నవరాత్రులు, జూలై 8 నుండి 10 వరకు శాకంబరీ దేవి ఉత్సవాలు జరుగనున్నందున అన్ని ఏర్పాట్లు సక్రమంగా చేయాలని, ఆధ్యాత్మికంగా, ధార్మికంగా మరింత ఉన్నతంగా కార్యక్రమములు నిర్వహించాలని ఈవో కోరారు. ఈ సంవత్సరం యాత్రికుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని, అభివృద్ధి పనులు జరుగుతున్న నేపథ్యంలో యాత్రికులకు అసౌకర్యం కలుగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గురు ప్రకాష్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కోటేశ్వరరావు, వైదిక కమిటీ సభ్యులు వి.శ్యావాశ్వ మహర్షి, సిహెచ్. ఆంజనేయ ఘనాపాటి, ప్రధాన అర్చకులు ఎల్.దుర్గాప్రసాద్, ఉప ప్రధాన అర్చకులు కోట ప్రసాద్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ ఎన్. రమేష్ బాబు, బి.వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్‌పై అవగాహన

ప్రజాశక్తి-గంపలగూడెం: ఆధునిక కాలానికి అనుగుణంగా ప్రజలకు అర్థమయ్యే రీతిలో చిత్ర ప్రదర్శన ద్వారా ప్రజలకు హెల్మెట్ పై అవగాహన అవగాహన సదస్సు జరిగింది. గంపలగూడెం ఎస్సై ఎస్ శ్రీనివాస్ మండలంలోని అమ్మిరెడ్డిగూడెం గ్రామంలో గురువారం రాత్రి ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు. ఇందులో హెల్మెట్ ధరించడం వల్ల వచ్చే ఉపయోగాలు,ధరించకపోతే జరిగే నష్టాలను కళ్ళకు కట్టినట్లు ప్రజలకు చూపించారు. అదేవిధంగా, కళాశాల మరియు పాఠశాలలో ఉత్త వయసులో ఉన్న బాల బాలికలకు బ్యాడ్ టచ్ మరియు గుర్తొచ్చే విషయమై అవగాహన కల్పించారు. ఇప్పటికే పలు గ్రామాల్లో ఈ రకమైన ప్రదర్శనలు చేయడం వల్ల ప్రజల్లో (ప్రయాణికులలో)కొంత అవేర్నెస్ వచ్చినట్లు తెలుస్తోంది.

16 నుంచి ఇసుజు సర్వీస్ క్యాంప్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఇసుజు మోటార్స్ ఇండియా తన ఇసుజు డి-మ్యాక్స్ పిక్-అప్స్, ఎస్?యూవి శ్రేణి కొరకు దేశవ్యాప్తంగా 'ఇసుజు ఐ-కేర్ మాన్సూన్ క్యాంప్'ను నిర్వహిస్తుందని సంస్థ ఇంచార్జి కె.రామరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సర్వీస్ క్యాంప్ వినియోగదారులకు అద్భుతమైన ప్రయోజనాలు అందిస్తుందన్నారు. ఈ వర్షాకాలంలో సమస్య రహితమైన డ్రైవింగ్ అనుభవం కొరకు నివారణాత్మక నిర్వహణ చెక్స్‌ను అందించాలనే లక్ష్యంతో ప్రారంభించబడిందని తెలిపారు. ఈ మాన్సూన్ క్యాంప్ అన్ని ఇసుజు అధీకత డీలర్ సర్వీస్ అవుట్‌లెట్స్ లో ఈ నెల 16 నుంచి 21వ తేదీ వరకు ఏర్పాటు చేయబడుతుందని తెలిపారు. ఈ సమయంలో వినియోగదారులు వారి వాహనాల కోసం ప్రత్యేక అఫర్లు, ప్రయోజనాలను అందుకోవచ్చన్నారు.

మాజీ అధ్యక్షునికి నోటీసు

ప్రజాశక్తి-తిరువూరు: టిడిపి తిరువూరు మండల మాజీ అధ్యక్షులు దొడ్డా లక్ష్మణరావుకు ఆపార్టీ మండల అధ్యక్షు లు వెదురు వెంకట నర్సిరెడి సంజాయిషీ నోటీ స్ జారీ చేశారు. ఈమేరకు ఆయన శు క్రవారం విలేకర్లకు వెల్లడించారు. ఈ నెల 11వ తేదీన మండ లంలోని కొమ్మిరెడ్డిపల్లిలో నియోజకవర్గ పరిశీల కులైన పార్టీ రాష్ట్ర కార్యదర్శి సుఖవాశి శ్రీనివాస రావు, పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపి పి గద్దె వెంకటేశ్వరరావు సమక్షంలో జరిగిన టిడిపి గ్రామ సంస్థాగత ఎన్నిక సందర్భంలో లక్ష్మణ రావు కొంతమంది వ్యక్తులకు మద్యం తాగించి వాళ్లతో గొడవ చేయించారు. దీనితో ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగింది. అదే రోజు సాయంత్రం కూడా కొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో పార్టీ సీనియర్ నాయకుడు దొడ్డా మాధవరావు ఇంటి మీదకు కొంతమంది ఆకతాయిలను పంపించి గొడవ సృష్టించాడు. దీంతో లక్ష్మణరావుకు షోకాజ్ నోటీస్ ఇచ్చామని, వివరణ ఇవ్వని పక్షంలో అతనిపై పార్టీ తీవ్రమైన చర్యలు తీసుకుంటుందని నర్సిరెడ్డి తెలిపారు.

సామూహిక అక్షరాభ్యాసం

ప్రజాశక్తి-వత్సవాయి: మండలంలోని వత్సవాయిలో అంగన్వాడీ కేంద్రాల్లో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాలను అందంగా ముస్తాబు చేశారు. చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య సీతమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ బీబీ జానీ తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఇటీవల కాచవరంలో జరిగిన అనుమానాస్పద మృతి కేసులో మిస్టరీ వీడింది. స్థానిక పోలీసుస్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎ.చంద్రశేఖర్ కేసు వివరాలను వెల్లడించారు. తన తండ్రిపై దాడికి పాల్పడి గాయపరిచిన ఆటోడ్రైవర్‌ను పథకం ప్రకారం హత్య చేసి ప్రతీకారం తీర్చుకున్న ముగ్గురు నిందితులను ఇబ్రహీంపట్నం పోలీసులు అరెస్టు చేశారు. కాచవరం (సత్యనారాయణ పురం) ఇందిరమ్మ కాలనీలో నడకుదుటి ఏసుబాబు, సైకం ప్రభాకర్ కుటుంబాలు నివసిస్తున్నారు. వీరు ఆటోలు నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. కొద్దికాలం క్రితం ప్రభాకర్ ఆటో మరమ్మతులకు గురవడంతో రాత్రి వేళ పనిచేస్తున్నాడు. ఈ సమయంలో శబ్దాలు రావడంతో ప్రభాకర్ ఇంటికి వెళ్లిన ఏసుబాబు అతనితో గొడవ పడ్డాడు. ఈ క్రమంలోనే కర్రతో ప్రభాకర్‌పై దాడికి పాల్పడ్డాడు. తీవ్రంగా గాయపడిన ప్రభాకర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతని పరిస్థితి సీరియస్‌గా ఉంది. ఈ ఘటనపై కోపోద్రిక్తులైన ప్రభాకర్ కుమారులు కుమార స్వామి, నవీన్ బాబు అంతు చూస్తామని ఏసుబాబును బెదిరించారు. వారు చెప్పినట్లే ఏసుబాబును హతమార్చేందుకు ప్లాన్ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తండ్రి ప్రభాకర్ వద్ద ఉన్న పెద్ద కుమారుడు నవీన్ బాబు పథకం రచించి తన తమ్ముడు కుమార స్వామి, ఇతని మావయ్య తిరుమలశెట్టి శంకర్ ను అమలు చేయాల్సిందిగా కోరాడు. ఏసు బాబు కదలికలను గమనించిన నిందితులు ఈ నెల ఐదో తేదీ అర్ధరాత్రి కాచవరం (సత్యనారాయణపురం) జాతీయ రహదారి వద్ద కారు నిలిపి రెండు గంటల పాటు కాపు కాశారు. ఈ సమయంలో ఏసుబాబు మద్యం మత్తులో జాతీయ రహదారి దాటి ఇందిరమ్మ కాలనీ రోడ్డులో నడుచుకుంటూ వెళ్తున్నాడు. నిందితులు కారులో వేగంగా ఇందిరమ్మ కాలనీ రోడ్డులోకి వెళ్లి వెనక్కి తిరిగి జాతీయ రహదారి వైపు వస్తూ నడిచి వెళ్తున్న ఏసుబాబును పథకం ప్రకారం ఢీకొట్టి చంపారు. అనంతరం అక్కడి నుంచి మిర్యాలగూడకు పరారయ్యారు. ఈ ఘటనపై ఈ నెల



6న సైకం ప్రభాకర్ కుమారులు నవీన్ బాబు, కుమార స్వామిలపై అనుమానం వ్యక్తం చేస్తూ ఏసు బాబు తల్లి అంజలి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దర్యాప్తు చేపట్టిన పోలీసులు సీసీ పుటేజీలను పరిశీలించారు. ఏసు బాబును నిందితులు కారుతో ఢీకొట్టి హత్య చేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు సైకం కుమార స్వామి, తిరుమలశెట్టి శంకర్, పథకం రూపొందించిన సైకం నవీన్ బాబు కాచవరం వీఆర్వో ఎదుట లొంగిపోగా అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు హౌస్ ఆఫీసర్ చంద్రశేఖర్ తెలిపారు. నిందితుల్లో తిరుమలశెట్టి శంకర్ విజయవాడ నగరంలో ఓ హత్య కేసులో నిందితుడిగా ఉన్నట్లు చెప్పారు. సమావేశంలో ఎస్సై విజయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యాకిట్లు పంపిణీ

అవనిగడ్డలో...

గూడూరులో...

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సర్వేపల్లి రాధా కిషన్ విద్యార్థి మిత్ర స్కూల్ కిట్లను డిసి చైర్మన్ పోతన స్వామి శుక్రవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ కష్ణారావు, హెచ్ఎం గొరిపర్తి వెంకట విజయ కుమారి,కూటమి నాయకులు పోతన రామోజీ, ఎన్ ఏ బేగ్, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** పేద విద్యార్థుల విద్యాభివద్ధికి ఓటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సర్వేపల్లి రాధాకష్ణ విద్యా మిత్ర పథకం కింద పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫామ్ పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ పేద విద్యార్థులు ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రోత్సాహకాలు సౌకర్యాలు సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యావంతులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబా, ఎంపీపీ తుంగల సుమతీదేవి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరసింహారావు, ఎంఈఓ 2 అన్నపురెడ్డి పిచ్చయ్య పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** గన్నవరం మండలంలో 64 స్కూళ్లలో ఎప్పుడూ లేని విధంగా పాఠశాలలు తెరిచిన రోజే, పిల్లలకు కొత్త పుస్తకాలు, యూనిఫారం, బెల్ట్, బూట్లు, సాక్సులు పిల్లలకు అందజేశారు. జిల్లా పరిషత్ ఎంపీపీ ఎంపీ పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలకు పుస్తకాలు కిట్లు అందజేయడం పట్ల పిల్లల తల్లిదండ్రులు సంతోషిస్తున్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ విద్యార్థి మిత్ర పథకంలో నాణ్యమైన కిట్లు ఇచ్చిన విద్యా శాఖా మంత్రి నారా లోకేష్‌కి పిల్లలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు.

కరకట్ట అభివృద్ధికి నిధులు మంజూరు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఉల్లెపాలెం బ్రిడ్జి నుంచి హంసలదీవి పుష్కర ఘాట్ వరకు కరకట్ట అభివృద్ధికి రూ 2.50 కోట్లు మంజూరైనట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం అవనిగడ్డలోని తమ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సరైన పర్యవేక్షణ నిర్వహణ లేక కష్ణానది కరకట్టలు ఇటీవల కృష్ణా నదికి సంభవించిన భారీ వరదలకు పూర్తిగా దెబ్బ తిన్నట్లు తెలిపారు. కృష్ణా నదికి 15 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చిన తట్టుకునేలా నది సముద్రపు కరకట్టలను పూర్తిగా అభివద్ధి చేసి ఎత్తు పెంచి రోడ్డు నిర్మించాలని తాను ప్రతిపాదనలు ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. దీనితో రాష్ట్ర ప్రభుత్వం ముందుగా దివి లెఫ్ట్ ఫ్లడ్ బ్యాంక్ కోడూరు మండలం ఉల్లి పాలెం బ్రిడ్జి వద్ద నుండి హంసలదీవి పుష్కర్ ఘాట్ వరకు కష్ణా నది కరకట్ట పూర్తిస్థాయిలో అభివద్ధి చేసేందుకు కష్ణ డెల్టా సిస్టం చీఫ్ ఇంజనీర్ హెడ్ ద్వారా ఈ నిధులు మంజూరు చేసినట్లు వివరించారు.

16 నుండి మోటూరు రైల్వేగేటు మూసివేత

ప్రజాశక్తి - గుడివాడ : ఈ నెల 16 నుండి ఈ నెల 30వ తేదీ వరకు రూరల్ మండల పరిధిలోని మోటూరు రైల్వే గేటు మూసివేస్తునట్లు రైల్వే పిడబ్ల్యూ రహ్మాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16వ తేది నుండి రైల్వే గేటు ఇతర రిపేర్లు నిమిత్తం మోటూరు గేటును 15రోజుల పాటు మూసివేస్తున్నట్లు తెలిపారు.

సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసిలు అందజేత

ప్రజాశక్తి-గన్నవరం : ఇరువురు రోగులకు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసి లను ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే వెంకట్రావు శుక్రవారం అందజేశారు. గన్నవరం మండలం బుద్ధవరం గ్రామస్తులు భువనేశ్వరి పలగాని రూ. 3. 50 లక్షలు, కొండపావులూరు గ్రామానికి చెందిన కూచిపూడి కోటేశ్వరమ్మ కు రూ.2 లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఎల్వోసి లను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. వైద్య చికిత్సకు సాయం లభించేలా కృషిచేసిన యార్లగడ్డకు రోగుల కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్య మంత్రి సహాయ నిధిని పేద రోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

రక్తదాతలకు సత్కారం

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : ప్రపంచంలో కృత్రిమంగా తయారు చేయలేనిది రక్తం ఒక్కటేనని ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వాలని జిల్లా సర్వజన ఆస్పత్రి పర్యవేక్షణ అధికారి ఆశాలత పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా ఎక్కువసార్లు రక్తం దానం చేసిన పలువుని గుర్తించి మచిలీపట్నం సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి లో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆశాలత మాట్లాడుతూ ఆసుపత్రి సిబ్బంది, ప్రజలు రక్త దానంపై పూర్తి అవగాహన కలిగి ఉండా లన్నారు. అపోహలను తొలగించుకోవాలని కోరారు. యువత రక్తదాన కార్యక్రమంలో విరివిగా పాల్గొనాలని కోరారు. అత్యవసర సమయంలో చేసే రక్తదానం ప్రాణదానం తో సమానం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ సూపరెంటెంట్ శ్రీనివాస్, జిల్లా ఆరోగ్య శాఖ ఎయిడ్స్, టీబి అండ్ లెప్రసీ అధికారి అంబటి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతలను అభినందిస్తున్న దృశ్యం

మాదివాడ పద్మావతిని సన్మానిస్తున్న దృశ్యం

ఘనంగా పునీత అంతోని మహోత్సవం

ప్రజాశక్తి-గన్నవరం : కేసరపల్లి గ్రామంలో పునీత ఆంతోనీ వారి ఉత్సవం ఘనంగా జరిగింది. విజయవాడ మేత్రాసన పీఠాధిపతులు తెలగతోటి రాజారావు, పలువురు గురువులు దివ్యబలిపూజ సమర్పించారు. పీఠాధిపతులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అంతోని వారి లాగా భక్తి శ్రద్ధతో కలిగి ఉండాలని, యువత మంచి మార్గంలో నడవాలని తెలియజేశారు. ఈ పండగ మహెూత్సవ లో కేసరపల్లి కర్తలు రె.ఫాదర్ నూతలపాటి కిషోర్, గన్నవరం విచారణ కర్తలు పసల తామస్, విజయవాడ మేత్రాసన గురువులు, కన్యా స్త్రీలు, సంఘ పెద్దలు పాల్గొన్నారు. సుమారు గా నాలుగు వేల మంది కి ప్రేమ విందు ఏర్పాటు చేశారు.

ముగిసిన ఉపాధ్యాయుల బదిలీ కౌన్సెలింగ్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : విద్యాశాఖ ఆధ్వర్యంలో కష్ణా జిల్లా పరిషత్ సమావేశ హాలులో నాలుగు రోజుల పాటు నిర్వహించిన ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయుల బదిలీల కౌన్సిలింగ్ ప్రక్రియ శుక్రవారం తో ముగిసింది. మొత్తం 2,780 మంది ఉపాధ్యాయులను కౌన్సిలింగ్ ప్రక్రియ ద్వారా బదిలీ చేశారు. వీరిలో మునిసిపల్ పాఠశాలలో ఎస్ జి టి లుగా 54, మునిసిపల్ కార్పొరేషన్ పాఠశాలలో-429, జిల్లా పరిషత్ యాజమాన్య పాఠశాలల్లో 2297, మంది ఎస్ జి టి ఉపాధ్యాయులు ఉన్నారు. కష్ణా జిల్లా విద్యాశాఖాధికారి పి వి జే రామారావు , ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖాధికారి యు వి సుబ్బారావు ల ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ పూర్తి చేశారు.

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న కమిషనర్ చంద్రశేఖర్

కలెక్టర్‌ను కలిసిన పెడన మున్సిపల్ కమిషనర్

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : పెడన మున్సిపల్ కమిషనర్‌గా ఎల్ చంద్రశేఖర్ రెడ్డి ఇటీవల బాధ్యతలు చేపట్టారు. తొలిసారి శుక్రవారం జిల్లా కలెక్టర్ డీ.కే బాలాజీ ని మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకే అందజేశారు.. ఈ కార్యక్రమంలో పెడన మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలికి సత్కారం

ప్రజాశక్తి-అవనిగడ్డ : పులిగడ్డ ఎంపీపీ స్కూల్లో గత ఎనిమిది సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ ఎంతో మంది విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దడంలో మాదివాడ పద్మావతి ప్రత్యేక శ్రద్ధ వహించారని గ్రామ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆ పాఠశాల వద్ద బదిలీపై వెళుతున్న పద్మావతి వీడ్కోలు అభినందన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పద్మావతి పులిగడ్డ పాఠశాల నుండి నాగాయలంక మండలం తలగడదీవి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి ఎంపీపీ స్కూల్‌కి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా పద్మావతిని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సత్కరించారు. వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, ఉపాధ్యాయులు విమల, ప్రియాంక పాల్గొన్నారు.

తైక్వాండోలో సాత్వికకు బంగారు పతకం

ప్రజాశక్తి-ఘంటసాల : ఈనెల 9, 10, 11 తేదీల లో అనంతపురం జిల్లా తాడిపత్రిలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 14 తైక్వాండో పోటీల్లో ఘంటసాల మండలం తెలుగురావు పాలెం గ్రామానికి చెందిన చిట్టూరి నరసింహారావు-వనిత దంపతుల కుమార్తె చిట్టూరి సాత్విక బంగారు పతకం సాధించింది. కోచ్‌లు మాస్టర్ సుబ్బారావు కుమారి సింహాద్రి జాహ్నవి శిక్షణలో ఈ విజయం సాధించింది. బంగారు పతకం సాధించిన చిట్టూరి సాత్విక ను గ్రామ సర్పంచ్ రాచూరి ప్రసాద్ బాబు, మాజీ సర్పంచ్ ఆరుంబకు రవి, పైడిపాముల నెహ్రూ, గుత్తికొండ చారిటబుల్ ట్రస్ట్ అధినేతలు గుత్తికొండ కళ్యాణ్జి, త్తికొండ రవిబాబులు అభినందించారు అలాగే అండర్ -14 తైక్వాండో విభాగంలో జాతీయ జట్టుకు ఎంపికైనందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

పిఆర్‌సి కమిషన్‌ను ఏర్పాటు చేయాలి

- ఎపిజెఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు

మాట్లాడుతున్న బొప్పరాజు వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న పిఆర్సి కమిషన్‌ను ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని ఏపీ జెఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు కోరారు. ఉద్యోగుల సమస్యల తెలుసుకునే ప్రక్రి యలో భాగంగా ఏపి జె ఏ సి ఉద్యోగుల పక్షాన చేస్తున్న జిల్లాల పర్యటనలో భాగంగా శుక్రవారం కష్ణా జిల్లా వచ్చిన వెంకటేశ్వర్లు ఉద్యోగులతో స్థానిక రెవెన్యూ కల్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు. తొలుత నిర్వహించిన విలేకరుల సమావేశంలో బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎంతో ఆశగా ఉద్యోగులు అందరూ కలిపి కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చుకున్నామని అదే సందర్భంలో ఉద్యోగులు దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న డిఏ, పి ఆర్ సి కమిషన్ ఏర్పాటు సమస్యలు పరిష్కారం అవుతాయని భావించామని అయితే ఇప్పటివరకు వాటిపై ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు స్పందించక పోవడం శోచనీయం అన్నారు. తామేమీ గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని డిఏ బాకాయలు విడతల వారిగా చెల్లించిన పర్వాలేదుగానీ పిఆర్‌సి కమిషన్ ను మాత్రం వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంతో స్నేహ పూర్వక వాతావరణంలోనే ఉద్యోగులు సమస్యల సాధనకు కషి చేస్తామని తెలిపారు. అలాగే ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను భర్తీ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అసోసియేట్ ప్రెసిడెంట్ ఫణి పేర్రాజు ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకట రాజేష్,సంఘ రాష్ట్ర నాయకులు లక్ష్మీ, విజయలక్ష్మి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎం.వి.శ్యామ్ నాథ్ , విఆర్ఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కే అంజనేయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణానదిలో గాలింపు చర్యలు

మాట్లాడుతున్న చంద్రిక

అక్కాతమ్ముడు మృతి కేసు విచారణ

ప్రజాశక్తి-మైలవరం: మైలవరంలో అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన అక్కాతమ్ముడు కేసును పోలీసులు విచారిస్తున్నారు. చిన్నారులు మృతిచెందిన విషయం తెలుసుకున్న తల్లి చంద్రిక బెహరాన్ నుండి శుక్రవారం మైలవరం చేరుకుంది. మైలవరంలో పోలీస్ స్టేషన్లో ఎస్ఐ సుధాకర్ చంద్రిక నుండి వివరాలు తెలుసుకుంటున్నారు. తమ మధ్య ఎలాంటి గొడవలు లేవని, భర్త రవిశంకర్ ఎంతో అన్యోన్యంగా ఉండే వారని, మూడు నెలల క్రితం బెహరాన్ వెళ్లానని చంద్రిక తెలిపింది. ఈ నెల 5, 6,7 తేదీల్లో భర్త రవిశంకర్‌తో ఫోన్‌లో మాట్లాడానని, ఏవైనా అప్పులు ఉంటే జీతం వచ్చిన వెంటనే డబ్బులు పంపిస్తానని చెప్పానని పోలీసులకు వివరించింది. చంద్రికతో పాటు మరికొంతమంది బంధువుల నుండి కూడా పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. అయితే రవిశంకర్ ఇంట్లో సూసైడ్ నోట్ పోలీసులకు లభించినట్లు సమాచారం. తమ చావుకు ఎవరు బాధ్యులు కాదని, ఎవరికి ఎలాంటి సంబంధం లేదని, తన పుట్టినరోజు నాడే చావు రోజని రవిశంకర్ రాసిన లేఖలో పేర్కొన్నాడు. గత ఆదివారం ఉదయం ఇంటి నుంచి వెళ్లిన రవిశంకర్ ఇబ్రహీంపట్నం ఫెర్రి వద్ద కృష్ణానదిలోకి దూకి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. మైలవరం సిఐ దాడి చంద్రశేఖర్ పర్యవేక్షణలో ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు డ్రోన్, బోటు సాయంతో ముమ్మరంగా గాలిస్తున్నారు. ఇంతవరకు రవిశంకర్ గురించి ఎలాంటి ఆచూకీ లభించలేదు.

డీజీ లక్ష్మి పథకంపై అవగాహన

ప్రజాశక్తి-విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం కొత్తగా ప్రవేశపెట్టిన డీజీ లక్ష్మి పథకం పై కొత్తగా ఎన్నుకున్న డీజీ లక్ష్మిలకు అవగాహన , శిక్షణా కార్యక్రమాన్ని విఎంసి ప్రాజెక్టు ఆఫీసర్ పి వెంకటనారాయణ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ మాట్లాడుతూ కొత్తగా ఎన్నుకున్న డీజీ లక్ష్మిల కోసం కస్టమర్ సర్వీస్ సెంటర్స్ ఏర్పాటుకు సంబంధించి ఒక్కొక్క ఎస్ఎల్ఎఫ్ నుండి ఒక్కొక్కరిని ఎంపిక చేశారని, డిగ్రీ అర్హత ప్రమాణంగా వీరిని ఎన్నుకోవడం జరిగిందని చెప్పారు. ఈ మేరకు వారికి శిక్షణ తరగతులు నిర్వహించి డిజి లక్ష్మీ పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు మరియు వారికి బయోమెట్రిక్ డివైస్ ను కూడా అందించడమే కాకుండా ఏవిధంగా ఉపయోగించాలో తెలియ జేసారు. ఎనుకున్న ఈ-శ్రమ సర్వే ద్వారా అసంఘటిత కార్మికులకు సర్వే చేయనున్నారు అని అన్నారు.ట్రైనింగ్ సమయం పూర్తయిన తర్వాత వారికి లాగిన్ వచ్చే విధంగా చూసి తద్వారా సేవలు అందించేందుకు కషి చేస్తామన్నారు. సిఎస్‌సి సెంటర్స్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన సర్వీసులు అన్ని అందించబడతాయన్నారు. డిజి లక్ష్మీ ద్వారా దాదాపు 200 సర్వీసులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఈ సర్వీసులను ప్రజలకు చేరువ చేసేందుకు విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో మూడు సర్కిల్ లో ఉన్న 450 సెంటర్లను ఏర్పాటు చేయనున్నారు. ఈ సేవలను విజయవాడ నగర పాలక సంస్థ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

రమణబాబు సేవలు అభినందనీయం

నందిగామ ఆర్‌డిఒ బాలకృష్ణ

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మున్సిపల్ కమిషనర్ ఇవి రమణబాబు నందిగామ పట్టణ అభివద్ధికి చేసిన సేవలు అమోఘమని నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి ఆర్డిఓ కే బాలకష్ణ పేర్కొన్నారు. గురువారం రాత్రి నందిగామ బాబు జగజ్జీవన్ రావ్ భవనంలో బదిలీపై ప్రకాశం జిల్లా గిద్దలూరు మున్సిపాలిటీకి వెళ తున్న నందిగామ మున్సిపల్ కమిషనర్ రమణబాబు అభినందన సభ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రమణబాబును పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది గ్రామ సచివాలయ ఉద్యోగులు తదితరులు ఘనంగా సన్మానించి రమణబాబు సేవలను కొనియాడారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న నందిగామ ఆర్డిఓ బాలకృష్ణ మాట్లాడుతూ కమిషనర్‌గా వచ్చి తొమ్మిది నెలల కాలంలోనే నందిగామలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసి రమణబాబు ప్రజలు మనలను పొందటం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ఎప్పుడూ చిరునవ్వుతో అందరినీ పలకరిస్తూ ఆయన అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని వెళ్లారని అధికారులు ప్రజాప్రతినిధులతో కూడా కమిషనర్ రమణబాబు ఎంతో

మున్సిపల్ కమిషనర్‌ను సన్మానిస్తున్న ఆర్డీవో బాలకృష్ణ

సానిహిత్యంగా ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరించే వారిని తెలిపారు. ముఖ్యంగా నందిగామ పట్టణంలో తాగునీటి సమస్యను పరిష్కరించడం ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందన్నారు. మున్సిపల్ కమిషనర్ రమణబాబు మాట్లాడుతూ నందిగామ ప్రజలు తనకు అందించిన సహకారం మరువలేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ సిఐ వై.వి ఎల్ నాయుడు నందిగామ ప్రభుత్వ ఆస్పత్రి అభివద్ధి కమిటీ చైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు టిడిపి తెలుగు రైతు నాయకులు అమ్మినేని జ్వాలా ప్రసాదు పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు డ్వాక్రా సంఘాల మహిళలు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు ప్రోత్సాహకాలు

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణం కమ్మ కళ్యాణ మండపం నందు శుక్రవారం నియోజకవర్గస్థాయిలో ఇటీవల వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో నియోజకవర్గ టాపర్ గా, మండల టాపర్ మరియు స్కూల్ టాపర్ గా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు కమ్మ సంఘం వారి ఆధ్వర్యంలో బహుమతుల (ప్రోత్సాహకాల)ను మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కష్ణ ప్రసాద్ తో కలిసి అందజేసిన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ఈ నాడు విద్యావ్యవస్థలో ఎన్నో నూతన విధివిధానాలను తీసుకువస్తూ దేశంలోనే ఉత్తమమైన మార్పు వేస్తున్న రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు యువనేత నారా లోకేష్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు, ఈరోజు గవర్నమెంట్ జిల్లా పరిషత్ స్కూల్లో విద్యను అభ్యసించి ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా రాణిస్తు బహుమతులను అందుకుంటున్న విద్యార్తులకు అభినందనలు తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులలో ఈ ప్రోత్సాహకం సరికొత్త నూతన ఉత్సాహానికి నాంది పలుకుతుందని ఈ సందర్భంగా వారికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠపురం బ్యారేజీ నిర్మించాలి

నాగార్జున సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ తీర్మానం



ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఉమ్మడి కృష్ణాజిల్లా నాగర్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ సర్వసభ్య సమావేశం ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోటా వీరబాబు అధ్యక్షతన గురువారం పట్టణంలోని పులిచింతల ప్రాజెక్టు అతిథి గృహంలో జరిగింది. ఈ సమావేశంలో ప్రాజెక్ట్ కమిటీ కాంపిటెంట్ అథారిటీ నాగర్జున సాగర్ ఎడమ కాలువల సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎంఆర్ మొహిద్దీన్ మాట్లాడుతూ ప్రాజెక్ట్ కమిటీ పరిధిలో బ్రాంచ్, మేజర్, మైనర్ కాలువల మీద ఓ అండ్ యమ్ గ్రాంట్ క్రింద కంప తొలగింపు, పూడిక తీత, తనిఖీ దారులకు మంజూరైన పనులను నీటి సంఘాల ప్రాజెక్టు కమిటీ, డిస్ట్రిబ్యూటరి కమిటీ, సాగు నీటి వినియోగ దారుల సంఘాల బాధ్యులు ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలని సంఘాలకు కూడా కొత్తగా బ్యాంకు ఖాతాలు తెరవాలని సూచించారు. ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్, సాగు నీటి వినియోగ దారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ నాగార్జున సాగర్ ఎడమ కాలువ పరిధిలో 2, 3వ జోన్లలో జగ్గయ్యపేట, నందిగామ, మైలవరం, గన్నవరం, నూజివీడు, దెందులూరు నియోజకవర్గాల పరిధిలో 3.67 లక్షల ఆయకట్టుకు అధికారికంగా 32 టీఎంసీ లు వాటా ఉండగా కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు (కే.ఆర్.ఎమ్.బి) నీటి విడుదల ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ మొత్తం సీజన్‌లో 18 టీఎంసీలు మించి రాలేదన్నారు. ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు మాట్లాడుతూ రెండోవ జోన్ ఆయకట్టు స్థిరీకరణకు జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గం ఉన్న ఎత్తిపోతల పథకాలకు అవసరమైన నీటి కొరకు దాములూరు-వైకుంటపురం బ్యారేజ్ నిర్మించాలని, వేదాద్రి-కంచెల ఎత్తిపోతల పథకానికి 15 కోట్లు అంచనాలతో మంజూరైన నిధులు పనులను వెంటనే మొదలుపెట్టాలని అన్నారు. జగ్గయ్యపేట, వత్సవాయి డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌లు ఏలూరు గోపాలరావు, చిత్తూరు సుభాష్, ఇతర డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ లు మాట్లాడుతూ డిస్ట్రిబ్యూటరీ కమిటీ పరిధిలో కాలువల సక్రమ నిర్వహణకు తాత్కాలిక ప్రాతిపదికన లస్కర్లను ఏర్పాటు చేయాలని కాలువలు డివిజన్, సబ్ డివిజన్ కార్యాలయాల్లో ఆక్రమణలకు చర్యలు తీసుకోవాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్, ఏలూరు, కృష్ణా జిల్లాల నుంచి 15 మంది డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ లు జగ్గయ్యపేట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే.కిషోర్, నూజివీడు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రామదాసు పాల్గొన్నారు.

కవికాలమ్

ఓదార్చేదెవరు?

వాయు విహంగమే యమపాశంగా మారిన వేళ
కన్న వాళ్ల ఆర్త నాదాలకు ఆ ఆకాశం కన్నీరు
కార్చిన వేళ
తల్లి కాలె తండ్రి, కోమాలోకి వెళ్ళే
అభం శుభం తెలియని ఆ పసికూన కళ్ళల్లో
కనిపించే ఆ అమాయకత్వం
ఎవరిదీ పాపం?
ఎందుకా శాపం?
వైద్య వత్తిలో నిష్ణాతులుగా తిరిగి వారి బిడ్డలు
వారి చెంతకు మళ్లీ చేరుతారని
గంపెడు ఆశలతో నిండిన ఆ తల్లి తండ్రుల
ఆర్త నాదం వినేదెవరు?
వారిని ఓదార్చే దెవరు?
ఆ గర్భ శోకానికి కారకులెవరు?
విధా! విధాతదా!
తెలియని ఈ ప్రశ్నలకు సమాధానం
ఎవరివ్వగలరు
ఇంతలోనే కనబడి అంతలోనే
మాయమైన ఆ ప్రాణాలకు ఆ భగవంతుడు
శాంతి చేకూర్చాలని
మనసారా ఆ భగవంతుని కోరుకుంటూ

పి. శ్రీదేవి,
డిప్యూటీ సెక్రటరీ, డా. యన్.టి.టి.పి.యస్.

విద్యుత్ అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: విద్యుత్ శాఖ విజిలెన్స్ విభాగం, ఆపరేషన్ విభాగం ఎన్టీఆర్ సర్కిల్ పర్యవేక్షణ ఇంజనీర్ పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం, గుంటుపల్లి, తుమ్మలపాలెం, జూపూడి, కాచవరం, కేతనకొండ మరియు కోటికలపూడి గ్రామాల్లో విస్తత తనిఖీలు నిర్వహించినట్లు స్కూటీ ఇంజనీర్ డిపిఈ (విజిలెన్స్) పి విజయ్ కుమారి మరియు ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం వసంతరావు సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ తనిఖీలలో 46 మంది అధికారులు, 189 మంది సిబ్బంది 46 బందాలుగా ఏర్పడి, 4682 సర్వీసులు తనిఖీ చేసి అనుమతించిన లోడు కంటే అదనంగా విద్యుత్తు వాడుతున్న 489 మందికి రూ.8.06 లక్షలు అపరాధ రుసుము విధించారు. విద్యుత్ సర్వీసుల తనిఖీ లు భారత విద్యుత్ చట్టానికి లోబడి ఉంటాయన్నారు. వినియోగ దారులందరూ వారి ఆవరణలో ఉండే విద్యుత్ మీటర్ల కు తప్పనిసరిగా సీలు ఉండేటట్లు నిర్ధారించుకోవాలని, ఒకవేళ సీలు లేకపోయినా తుప్పు పట్టి ఊడిపోయిన వెంటనే సంబంధిత విద్యుత్ సిబ్బందికి రాతపూర్వకంగా తెలియజేయాలి అన్నారు. ఏ ప్రాంతంలోనైనా విద్యుత్ అధికారులు తనిఖీలో సీల్ లేకపోవుట, ఉద్దేశపూర్వకంగా వాటిని తొలగించిన, గాట్లు పెట్టుట వంటివి గమనించని విద్యుత్ సౌరింగా నిర్ధారించి కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. భారత విద్యుత్ చట్టం సెక్షన్ 135 ప్రకారం పని చేయని మీటర్ నుంచి విద్యుత్ వాడుకున్న ఉండవలసిన మీటర్ బదులు వేరే మీటర్ పెట్టి, సీల్ లేకపోయినా విద్యుత్ చౌర్యం నిర్ధారణ అయినట్లు భావించబడుతుందన్నారు. మొదటిసారి తప్పిదానికి కాంపౌండింగ్ పద్ధతిలో అపరాధం చెల్లించి కేసు నుండి విడిచి పెడతారని తెలిపారు. రెండోసారి తప్పు దానికి అరెస్టు చేసి రిమాండ్ కు పంపి కఠినంగా వ్యవహరిస్తారు. అప్ప రాజు కట్టలేని పరిస్థితిలో రెవిన్యూ రికవరీ చట్టం

ఉపయోగించి ఆస్తులు చేయడం జరుగుతుందని తెలిపారు. మొదటిసారి కి తప్పిదానికి 3 రెట్లు రెండోసారి తగ్గడానికి 6 రేట్లు జరిమానా విధించే అవకాశం విద్యుత్ చట్టంలో ఉందన్నారు. విద్యుత్ చౌర్యం సామాజిక నేరం అని, విద్యుత్ చౌర్యం పై ఫిర్యాదులను పూర్తి వివరాలతో 8331014951, 9440812362, 944081049 నెంబర్ల కు నేరుగా లేదా వాట్సాప్ ద్వారా సంప్రదించ వచ్చని తెలిపారు. ఈ దాడులలో డి ఈ ఈ జి. గురు కిషోర్, ఐ సుధాకర్, కే స్టాలిన్ కుమార్, జె శ్రీనివాసరావు, ఏఈ కె. వెంకన్న, డివిజన్ లోని ఆపరేషన్ ఏఈలు మరియు విజిలెన్స్ ఏఈ లు సిబ్బంది పాల్గొన్నారు.

మల్లెల పూజ నిర్వహిస్తున్న దృశ్యం

కొండలమ్మ దేవస్థానంలో లక్ష మల్లెల పూజ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో ఉన్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద లక్ష మల్లెల పూజ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. యాత్రికులు సేవకులు, మాజీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు , దేవస్థానం అర్చకులు ఆర్.శివ సంతోష్‌శర్మ ఆధ్వర్యంలో 21 మంది ఋత్విక్కులు పూజాల్లో పాల్గొన్నారు. ఉదయం మూలవర్లకు పంచామతాలు, 12 రకాల పండ్ల రసాలతో అభిషేకం జరిగింది. అనంతరం శ్రీ అమ్మ వారికి మల్లెపువ్వులతో అర్చనా కార్యక్రమం జరిగింది. భక్తులం దరికి మంత్రపుష్పం, తీర్ధప్రసాదం అందించి నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు

పాఠ్యపుస్తకాలు అందజేత

పుస్తకాలు అందిస్తున్న కిశోర్‌బాబు

ప్రజాశక్తి-కంకిపాడు : ప్రతిభ ఉన్నప్పటికి కుటుంబ ఆర్థిక స్థోమత సహకరించక పోవడం వల్ల చిన్నారులు విద్యకు దూరంకాకూడదనే సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా తల్లికి వందనం పథకం నిధులను పాఠశాలల పునఃప్రారంభం రోజునే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విడుదల చేశారని కంకిపాడు మండల సీనియర్ నాయకులు యలమంచిలి కిషోర్ బాబు అన్నారు. కూటమి ప్రభుత్వ పాలన తొలి ఏడాది పూర్తయిన సందర్భంగా కంకిపాడుకు చెందిన తెలుగుదేశం పార్టీ ఆత్మీయ కుటుంబ సభ్యుడు పెసరమిల్లి చక్రవర్తి కుమార్తె సునందన (9వ తరగతి)కు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలకు అందించారు.

రైతుల సమస్యలు పరిష్కరిస్తాం : ఎంఎల్‌ఎ

రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెనిగండ్ల

ప్రజాశక్తి - గుడివాడ : రైతులకు అనేక పథకాలు, రాయితీలను అందిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకెళుతోందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శుక్రవారం స్థానిక చంద్రయ్య డ్రైన్ పరివాహక పంట పొలాల్లో ఎమ్మెల్యే రాము పర్యటించారు. ఈ సందర్భంగా పెదఎరుకపాడు, బేతవోలు, పరివాహక ప్రాంత రైతులతో పలు అంశాలపై మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చంద్రయ్య డ్రైన్ కట్ట పటిష్టంగా లేకపోవడంతో వరదలు వచ్చిన ప్రతిసారి గండ్లు పడి పంటలు మునిగిపోతున్నాయని రైతులు ఎమ్మెల్యే దష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ నియోజకవర్గంలో రైతాంగ సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని, రైతాంగ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సుబ్బారావు, నాయకులు దారపురెడ్డి మనేశ్వరరావు, వాసుపల్లి ఉమాశంకర్, దారపురెడ్డి శేషు, గూడపాటి రాజు, పాల్గొన్నారు.

రైతులకు ఇకెవైసి తప్పనిసరి

ఘంటసాల మండలం దేవరకొండ సచివాలయంలో ప్రదర్శిస్తున్న జాబిత

ప్రజాశక్తి-ఘంటసాల : అన్నదాత సుఖీభవ పథకం పొందాలంటే రైతులు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి మురళీకష్ణ తెలియజేశారు. ఘంటసాల మండలంలో శుక్రవారం అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల వివరాలు రైతు సేవ కేంద్రాల వ్యవసాయ శాఖ అధికారులు నోటీసు బోర్డులలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడుతూ జాబితాలో పేరు ఉన్న ప్రతి రైతు కచ్చితంగా రైతు సేవ కేంద్రంను సంప్రదించి ఈనెల 20వ తారీకు లోపు వేలిముద్ర వేసి ఈకేవైసీ చేయించుకోవాలని తెలిపారు . పీకేవైసీ చేయించుకొని యెడల అన్నదాత సుఖీభవ పథకం తాలుకు లబ్ధి రైతు బ్యాంకు ఖాతాలో జమ కాదన్నారు.కావున రైతులందరూ ఆధార్ కార్డు తీసుకుని సమీపంలోని రైతు సేవా కేంద్రంను సందర్శించాలని సూచించారు.**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ 2025 గాను అర్హుల జాబితా ప్రతి రైతు సేవా కేంద్రంలో పొందుపరిచామని ఏవో లోయ సునీల్ గురువారం తెలిపారు . అర్హత కలిగిన రైతులు తమ దగ్గరలోని రైతు సేవ కేంద్రంలోని గ్రామ వ్యవసాయ సహాయకుని వద్ద ఈనెల 20వ తారీకు లోపల రైతు వేలిముద్రలు ద్వారా వెరిఫికేషన్ చేయించుకోవాలని తెలిపారు.వేలిముద్ర ద్వారా వెరిఫికేషన్ చేయించుకున్న వారికి మాత్రమే అన్నదాత సుఖీభవ నగదు జమ అవుతాయన్నారు.

గుడ్లవల్లేరులో రహదారులు జలమయం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : శుక్రవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి మండల కేంద్రమైన గుడ్లవల్లేరు లోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి దాదాపు రెండు గంటల పాటు కురిసిన భారీ వర్షానికి ఇందిరా కాలనీ, జేమ్స్ పేట, కవుతరం ఫస్ట్ వన్ రహదారులు నీట మునిగి ప్రజల రాకపోకులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

అక్రమంగా వేసిన విద్యుత్ లైన్లు తొలగించాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు : అనధికార లేఅవుట్లలో ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అక్రమంగా వేసిన విద్యుత్ లైన్లు తొలగించాలని రాష్ట్రలోకాయుక్త, రాష్ట్ర విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి జి. విజయానంద్‌కు ఫిర్యాదు చేసిన ఫిర్యాదుమేరకు ఆంధ్రప్రదేశ్ ట్రెష్ట్ స్కాడ్ ఎలక్ట్రికల్ విజిలెన్స్ విజయవాడ విభాగం అధికారులు విచారణ చేపట్టినట్లు సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ తెలిపారు. ఆమేర విజిలెన్స్ ప్రతినిధి జి.దాస్ శ్రీనివాసగౌడ్ ను శుక్రవారం కలిసి స్టేట్మెంట్ రికార్డు చేసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనధికార లేఅవుట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని, జిల్లాలో కూడా సీఆర్డీఏ, ముడా అనుమతులు లేకుండా వ్యవసాయ భూముల్లో వెంచర్లు వేస్తున్న రియల్టర్లు ప్రభుత్వానికి రావాలసిన రెవెన్యూకి గండికొడు తున్నారన్నారు. అనుమతుల్లేని వెంచర్లలో విద్యుత్ శాఖ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ లైన్లు, ట్రాన్స్ఫార్మర్లు వేస్తున్నారని రాష్ట్రలోకాయుక్తలో చేసిన ఫిర్యాదుమేర విజిలెన్స్ విచారణ జరగుతుందని తెలిపారు.

జర్నలిస్ట్ పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలని వినతి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలోని ప్రైవేట్ విద్యా సంస్థల్లో విద్యనభ్యసిస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్స్ పిల్లలకు యాభైశాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరుతూ మచిలీపట్నం మీడి యా మిత్రులు శుక్రవారం రాష్ట్ర గనులు, భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రను కలసి వినతిపత్రం అంద జేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో తక్షణమే ఫీజు రాయితీ ఉత్తర్వులు విడుదలయ్యేలా చూడాలని కోరారు. అలాగే 6వ తరగతి పైబడిన జర్నలిస్టుల పిల్లలకు విద్యాశాఖ ద్వారా ఉచితంగా పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మచిలీపట్నం మీడియా మిత్రుల విజ్ఞప్తిపై మంత్రి కొల్లు రవీంద్ర సానుకూలంగా స్పందించారు. ఫీజు రాయితీ, పాఠ్య పుస్తకాల పంపిణీ చేసే అంశంపై జిల్లా కలెక్టర్ కు అండార్స్ చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో పలువురు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఉన్నారు.

ముళ్లకంపలు తొలగింపు

ముళ్లకంపలు తొలగిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్ : ప్రజాదర్బార్ లో మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్‌లో సబ్ జైల్, తహసీల్దార్ కార్యాలయ వెనుక భాగాన పిచ్చి మొక్కలు, తుమ్మచెట్లు పెరిగి ఇబ్బందులు పడుతు న్నామని స్థానికులు ఫిర్యాదు చేశారు. మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు వెంటనే అధికారులు పిచ్చి మొక్కలు, తుమ్మ చెట్లు తొలగించారు. టిడిపి నాయకుడు, కష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, గొర్రెపాటి గోపీచంద్, 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్ సదరు ప్రాంతాన్ని పరిశీలించారు.

నేడు, రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-ఉయ్యూరు : ట్రాన్స్మిషన్ లైన్ స్ట్రింగ్ పనులు చేస్తున్న కారణంగా ఉయ్యూరు, గండిగుంట, కాటూరు, ముదునూరు, నందమూరు, యాకమూరు, తోట్లవల్లూరు, వల్లూరుపాలెం, పెన మకూరు, దేవరపల్లి, వల్లూరుపాలెం, పాములలంక 33/11 కేవీ సబ్ స్టేషన్ల పరిధిలో శనివారం, ఆదివారం ఉదయం 8 నుండి మధ్యాహ్నం 1 గంటవరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడ వచ్చని ఏపీసీపీడీసీఎల్ ఉయ్యూరు డివిజన్ ఈఈ డి.కష్ణనా యక్ తెలిపారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని, అత్యవసర పరిస్థితులు ఉత్పన్నమైతే విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు.

ప్రజాశక్తి-గన్నవరం : విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో.. 33/11కేవీ గన్నవరం సబ్ స్టేషన్ మెయింటినెన్స్ వర్క్ నిమిత్తం సరఫరా శనివారం ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల ఎ.డి పి.హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు గన్నవరం మొత్తం ఏరియా, సుబ్బారావు నగర్,మర్లపాలెం, చిన్న అవుటపల్లి, దుర్గాపురం, ఎయిర్పోర్ట్ సిటీ, బీబీ గూడెం, గోపరపు గూడెం స్లేట్ స్కూల్, చిక్కవరం ఇండస్ట్రీస్, ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును కావున గృహ, వ్యాపార, వ్యవసాయ, పరిశ్రమ వినియోగదారులు అందరూ సహకరించాలని కోరారు

చదువుతోనే పేదరిక నిర్మూలన : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రతిఒక్కరూ చదువుకోవడం ద్వారా సామాజిక హెూదా పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సూచించారు. శుక్రవారం ఎస్వీఎల్ క్రాంతి కళాశాల ప్రాంగణంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రైజింగ్ స్టార్ ప్రతిభ అవార్డులు సాధించిన వారిని సత్కరించగా అవనిగడ్డ చెందిన ఇరువురు విద్యార్థులు కే పావని, హుమేరా ఈ అవార్డులు సాధించడంతో వారిని సత్కరించే కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎన్వి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బుద్ధ ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎస్ వి ఎల్ కళాశాల విద్య బోధించడం తోపాటు సాంస్కతిక సంప్రదాయాలను కాపాడుకునే అవగాహన విద్యార్థుల్లో కల్పిస్తుందన్నారు. అదేవిధంగా విద్యార్థులకు వివిధ పోటీలలో తర్ఫీదు ఇచ్చి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందే విధంగా తీర్చిదిద్దు తుందన్నారు. ఏ రంగంలో అయినా కృషి ఉండా లని తద్వారా ప్రయోజకులై కుటుంబానికి కళాశాలకు వారు పుట్టి పెరిగిన ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తారని తెలిపారు. ఉదాహరణకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో అవమానాలు వివక్ష ఎదుర్కొన్నప్పటికీ చదువు ద్వారా ఆయన ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారని ఆయన నేటి తరానికి ఆదర్శం కావాలని సూచించారు. నియోజక వర్గ ప్రత్యేక అధికారి పి సాయిబాబు, కళాశాల కరస్పాం డెంట్ ఉమామహేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

7న ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-గన్నవరం : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకష్ణ పిలుపుమేరకు జులై 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరపాలని అలాగే ప్రతి గ్రామంలో జండా దిమ్మల నిర్మించాలని ఎమ్మార్పీఎస్ జాతియ ఉపాధ్యక్షులు కష్ణాజిల్లా ఇన్చార్జ్ జలదంకి నరసింగరావు అన్నారు. శుక్రవారం కేసర పల్లి లో గన్నవరం నియోజకవర్గ స్థాయి స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నరసింగరావు మాట్లాడుతూ 30 సంవత్సరాల పోరాటంలో ఎన్నో శ్రమలు ఎదుర్కొని వర్గీకరణ సాధించి వర్గీకరణ ఫలాలు అందించిన సందర్భంగా 31 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరపాలని ప్రతి గ్రామంలో జండా దిమ్మల నిర్మించాలని కోరారు. ఎమ్మార్పీఎస్ కష్ణాజిల్లా అధికార ప్రతినిధి కోటా కష్ణ మోహన్, గన్నవరం ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ మంద వేణు మాదిగ, ఉద్యోగుల ఫెడరేషన్ కష్ణా జిల్లా అధ్యక్షులు బాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

నాటుసారాను నివారించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-విస్సన్నపేట: విసన్నపేట మండలం తెల్లదేవరపల్లి గ్రామం తండాలో శుక్రవారం ఏర్పాటుచేసిన 2.0 కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటు సారా వల్ల ఎంతోమంది జీవితాలు నాశనం అవుతున్నాయని, రాష్ట్రంలో నాటు సారా నిర్మూలనే ధ్యేయంగా నవోదయ 2.0 కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలోని నాటు సారా తయారీదారులు పూర్తిగా తయారీని నిలిపివేయాలని, ప్రభుత్వం ఎక్సైజ్ శాఖ ద్వారా కొంత ఫండు కేటాయించి వారికి జీవనోపాధి కోసం ప్రతి కుటుంబానికి ఆసరాగా అందించనుందని ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు. నాటు సారా తయారు వినియోగం ఎన్నో రోగాలు వయసుతో సంబంధం లేకుండా వస్తున్నాయన్నారు. చిన్న వయసులోనే ఎంతోమంది మహిళలు వితంతువులుగా నిరాశ్రయులుగా మారడానికి నాటు సారా ప్రథమ కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కే మాధురి తదితరులు పాల్గొన్నారు.

9న సమ్మెను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-ఎ.కొండూరు: మండల కేంద్రమైన ఎ.కొండూరు సీఐటీయు కార్యాలయంలో శుక్రవారం విజయలక్ష్మి అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సిహెచ్ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాల్ని నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికులకు ఏ హక్కులు లేకుండా చేసి యజమానులకు కార్మికులని కట్టు బానిసలు గా మార్చిందన్నారు.మోడీ బాటలోనే రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం 8 గంటల పని దినాన్ని 12 గంటలుకు పెంచుతూ నిర్ణయం తీసుకుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా, కార్మికులకు గుది బండ గా మారిన లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, జులై 9 న జరిగే సమ్మెలో కార్మికులందరు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సదస్సు లో సిఐటియు ఎ. కొండూరు మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరావు, వ్యవసాయ కార్మిక మండల కార్యదర్శి పి. ఆనందరావు, తాపీ యూనియన్ అధ్యక్షులు పి.చెన్నారావు, పి. శ్రావణి, కె.దుర్గ, ఎలక్ట్రికల్ వర్కర్లు పాల్గొన్నారు.

శ్రీనివాసుని కళ్యాణోత్సవం

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: చిట్టినగర్‌లోని పద్మావతి గోదాదేవి సమేత గరుడాచల స్థిత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాద్ శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు తదితరులు పూర్ణకుంభంతో ఎంపీ కేశినేని శివనాథ్, ఏపీ స్టేట్ హ్యాండ్లూమ్ అండ్ టెక్స్ టైల్స్ అధికారి సిసోడియాకు స్వాగతం పలికారు. ఉత్సవాలలో భాగంగా మూడో రోజు సామూహిక కుంకుమార్చనలో వేలాది మంది మహిళలు పాల్గొన్నారు. సాయంత్రం టీటీడీ వేద పండితులచే పద్మావతి గోదాదేవి సమేత శ్రీనివాసుని కల్యాణం అత్యంత కమనీయంగా జరిగింది.

పని గంటల పెంపు దుర్మార్గం : సిఐటియు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కార్మికుల పని గంటలు పెంపు దుర్మార్గమని ఎన్టీఆర్ జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ అన్నారు. సిఐటియు మండల కమిటీ సమావేశం వెలగా లక్ష్మణరావు భవన్‌లో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ లేబర్ కోడ్స్ రద్దు డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా జూలై 9 న జరుగనున్న సార్వత్రిక జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్మిక హక్కులను కాలరాసే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలో పనిచేసే కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ కార్మికులను, విటిపియస్ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఆటో, లారీ, టాటా మోటార్స్ రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, బిల్డింగ్ వర్కర్స్ కీ వెల్ఫేర్ బోర్డు తక్షణమే పునః ప్రారంభించాలన్నారు. అంగన్వాడీ, ఆశా, మున్సిపల్, మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, స్కీం వర్కర్స్ కనీస వేతనం 26 వేలు, పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియు మండల కార్యదర్శి ఎం.మహేష్ మాట్లాడుతూ కొండపల్లి పారిశ్రామిక కార్మికులకు కనీస వేతనాల చట్టం అమలు చేయాలని, పిఎఫ్ ఈఎస్ఐ, కంపెనీ కార్మికులకు రవాణా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల ఉపాధ్యక్షులు ఇ కొండలరావు, విటిపియస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ ఎస్ పాపయ్య, ఇబ్రహీంపట్నం మినీ ట్రక్ ఆటో వర్కర్స్ యూనియన్ కోశాధికారి రాజేష్, నాయకులు సత్యనారాయణ, మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ కుంచం రాజేశ్వరి, కార్యదర్శి బి మంగమ్మ, ఆశా వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ యం సులోచన, ఉపాధ్యక్షులు పీతా కుమారి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎన్‌సిహెచ్ శ్రీనివాస్

మంత్రిని కలిసిన ఎంఎల్‌ఎ రాజగోపాల్

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: గతేడాది వచ్చిన భారీ వర్షాలకు జగ్గయ్యపేట నియోజకవర్గంలో పోలంపల్లి ప్రాజెక్టు వద్ద, మున్నేరు తువ్వ కాలవకు పడిన గండ్లు, మైసమ్మ గండి సమస్యను మంత్రి నిమ్మల రామానాయుడుకి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ వివరించి పరిష్కారం చూపాలి కోరారు. ఖరీఫ్ సమీపిస్తున్న నేపథ్యంలో రైతుల సమస్యను వెంటనే పరిష్కరించాలని గురువారం జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని విజయవాడలో వారి కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కలిసి సమస్యను క్షుణ్ణంగా వివరించారు. వెంటనే ఆయా సమస్యలను పరిష్కరించాలని కోరగా ఈ మేరకు ఆయన స్పందిస్తూ మొత్తంగా 3 కోట్ల 60 లక్షల రూపాయల నిధులతో పోలంపల్లి ప్రాజెక్టు వద్ద, మున్నేరు తువ్వకాలవకు పడిన గండ్లు, మైసమ్మ గండి వీటికి తక్షణ మరమ్మతులు చేసే విధంగా ప్రత్యేకంగా టెండర్లను పిలుస్తామని త్వరలోనే పనులు కూడా చేపడతామని మంత్రి నిమ్మల రామానాయుడు హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, ఏచూరి రాము తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: తిరుమలగిరి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్యాన్నదానానికి శుక్రవారం తెలంగాణ రాష్ట్రం ఖమ్మం పట్టణానికి చెందిన రిటైర్ డిఎస్‌పి గోనుగుంట్ల ప్రకాష్ రావు, శ్రీదేవి దంపతులు 25,116 రూపాయలు విరాళం అందించారు. దాతలకు ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి అనంతరం వారికి శ్రీ స్వామి వారి ప్రసాదం, శేష వస్త్రములు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి నూతక్కి వెంకట సాంబశివరావు, ధర్మకర్తల మండల చైర్మన్ కొమరగిరి భరద్వాజ్ పాల్గొన్నారు.

సాంకేతిక విద్యే లక్ష్యం

శారద రామకృష్ణ విద్యాలయ ప్రిన్సిపల్ సాయిరామ్‌ప్రసాద్

విజయవాడ : ప్రస్తుత పరిస్థితుల్లో శాస్త్ర సాంకేతికతో కూడిన విద్యనందించడమే తమ ఉద్దేశమని శారద రామకృష్ణ విద్యాలయ కరస్పాండెంట్, ప్రిన్సిపల్ సాయిరామ్‌ప్రసాద్ తెలిపారు. గడిచిన విద్యా సంవత్సరంలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించామన్నారు. మంచి విద్యావేత్తల ద్వారా విద్యాబోధన అందిస్తున్నామన్నారు. స్వామి వివేకానంద చూపిన బాటలో విద్యాబోధన పద్ధతులను అనుసరిస్తూ ఉత్తమ విద్యనందించేందుకు దోహదపడిన ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. నేడు పిల్లలు తీవ్ర ఒత్తిడికి గురవుతున్న సందర్భాలు బయటపడుతున్నాయని చెప్పారు. ఇంటి వద్ద పిల్లలు మారాం చేయకుండా సెల్‌ఫోన్‌ను నేటి తల్లిదండ్రులు ఇచ్చి వారు దానికి బానిసయ్యేందుకు కారణమవుతున్నారని చెప్పారు. అలా కాకుండా వారితో కలిసి కొద్దిసేపు వారికి మంచిమాటలు నేర్పించడం, వీలైతే వారి ఆటలను ప్రోత్సహించడం వంటి పనులు చేయాలని సూచించారు.

సారా విక్రేతకు జరిమానా

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: మండల పరిధిలోని అన్నెరావు పేట తండాకు చెందిన బాణావతు రవి గతంలో బైండ్ ఓవర్ అయి, మరలా సారా విక్రయానికి పాల్పడినందున రెడ్డిగూడెం తహసీల్దార్ ఎదుట హాజరు పరచగా లక్ష రూపాయలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సుశీలదేవి మాట్లాడుతూ ఇక ముందు నాటు సారా నిందితులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల నిలుపుదల, కఠిన కారాగార శిక్షలు అమలు జరుగుతాయని హెచ్చరించారు.

పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ పాఠశాల విద్యను గాడిలో పెట్టేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి అన్నారు. విద్యాధరపురం లేబర్ కాలనీలోనీ జీఎన్ఆర్ఎం హైస్కూల్లో పాఠ్య పుస్తకాలను ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గణేష్ శుక్రవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైలవరపు దుర్గారావు, పుప్పాల భవాని పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: 10వ ఆంధ్ర బాలికల బెటాలియన్ ఎన్‌సిసి గుంటూరు అధ్వర్యంలో కేతనకొండ సిఏటిసి-7 నేతాజీ సైనిక్ స్కూల్ సిబిఆర్ క్యాంపస్‌లో ఏడో రోజు శిబిరాన్ని క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ సుదర్శన్ ప్రారంభించారు. 64 మంది బాలికలు క్యాడెట్‌లను, ఎ ఐ స్టాఫ్ కొండపల్లి ఖిల్లా, మ్యూజియం సందర్శించి అక్కడ ఉన్న ప్రాముఖ్యతను వివరించారు. 327 ఎన్‌సిసి క్యాడెట్‌లకు కంచికచర్ల ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ స్టేషన్ ఆఫీసర్ ఎ.శివారెడ్డి అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ క్యాంప్ లో సుబేదార్ మెజర్ షేక్ ఇమామ్ సాహెబ్, ట్రైనింగ్ జెసిఒ రాజు పాల్గొన్నారు.

మాతా, శిశు మరణాలు తగ్గించేందుకు 'కిల్కారి'

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: మాతాశిశు మరణాలు తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం కిల్కారి ప్రోగ్రాంను ప్రవేశపెట్టిందని అరమ్మాన్ హెచ్ఆర్ డైరెక్టర్ జార్జ్ అన్నారు. కొండపల్లి శ్రామిక నగర్ (కొత్త గేటు) వద్ద పట్టణ ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్ సీ)ని హెచ్ఆర్ డైరెక్టర్ జార్జ్, హెచ్ఆర్ అసిస్టెంట్ నేహా, రాష్ట్ర కిల్కారి మేనేజర్ ఎల్.రాజు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కిల్కారి కాల్ ద్వారా తల్లీ బిడ్డల ఆరోగ్య సమాచారం అందుతుందన్నారు. గర్భిణి 4వ నెల మొదలుకొని పుట్టిన బిడ్డ సంవత్సరం వరకు గర్భిణులు, బాలింతల మొబైల్స్ కు ఈ కిల్కారి కాల్స్ వస్తాయన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే కిల్కారి కాల్ నెంబర్ 01244451660ను గర్భిణులు, బాలింతలు వారి మొబైల్ లో సేవ్ చేసుకుంటే కాల్ వచ్చినప్పుడు పూర్తి సమాచారాన్ని వినగలుగుతారని చెప్పారు. మళ్లీ తిరిగి ఆ సమాచారాన్ని వినాలంటే 14423 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి వినవచ్చున్నారు. కిల్కారి సేవలను గర్భిణులు, బాలింతలు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం క్షేత్రస్థాయికి వెళ్లి గర్భిణులు, బాలింతలను కలిసి కిల్కారి కాల్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. వాటి ప్రాముఖ్యతను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయకుమార్, హెచ్ వీ రత్నకుమారి, హెచ్‌ఏ సాంబశివరావు, కిల్కారి పీవో రాజు, ఆశాలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.